# ప్రజా గొంతుక

తెలుగు డిజిటల్ పత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ








తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సంచిక: 548 (కంప్లిమెంటరీ కాపీ) పేజీలు :శనివారం31 మే 2025

DIGITAL EDITION


# రాముడి బాటలోనే మా ప్రభుత్వం



ప్రజా గొంతుక డెస్క్ పహల్గాం దారుణానికి ప్రతీకారంగా ఉగ్రశిబిరాలను ధ్వంసం చేస్తానని గత పర్యటనలో హామీ ఇచ్చానని.. దానిని నెరవేర్చాకే ఇప్పుడు తిరిగి బిహార్ వచ్చినట్లు ప్రధాని మోదీ తెలిపారు.రాముడి బాటలో ఒక్కసారి వాగ్దానం చేస్తే.. దానిని నెరవేర్చి తీరతాం. ఇదే సరికొత్త భారత్ విధానం. పహల్గాంలో ఉగ్రదాడి జరిగింది. మన అమాయక ప్రజలు హత్యకు గురయ్యారు. ఒకరోజు తర్వాత నేను బిహార్ (ఏప్రిల్ 24న) పర్యటనకు వచ్చాను. పాక్‌లోని ఉగ్రవాదుల ప్రధాన కార్యాలయాలను ధ్వంసం చేస్తానని ఈ గడ్డపై నుంచి దేశానికి హామీ ఇచ్చాను. నా వాగ్దానాన్ని నెరవేర్చాకే ఇప్పుడు బిహార్‌లో అడుగుపెట్టాను.పాకిస్థాన్ మన మహిళల సిందూరం శక్తిని చవిచూసింది. పాక్ ఆర్మీ నీడలో తాము సురక్షితంగా ఉంటామని ఉగ్రవాదులు భావించారు. మనం ఆ దేశ సైన్యాన్ని మోకాళ్లపై కూర్చోబెట్టాం. మనం వారి ఎయిర్ బేస్‌లను, మిలిటరీ స్థావరాలను నిమిషాల్లోనే ధ్వంసం చేశాం. ఆపరేషన్ సిందూర్ మన అమ్ములపొదిలో కేవలం ఒక బాణం మాత్రమే అని పాక్ తెలుసుకోవాలి. ఉగ్రవాదంపై మన యుద్ధం ముగియలేదు.. నెమ్మదించలేదు. మరోసారి ఉగ్రదాడి జరిగితే.. ఈసారి ఆ పాము తలే ధ్వంసమవుతుంది" అని ప్రధాని మోదీ వెల్లడించారు.

## 14 ఏళ్ల ఐపీఎల్ స్టార్‌ను కలిసిన ప్రధాని మోదీ



ప్రజా గొంతుక డెస్క్ వైభవ్ సూర్యవంశీ .. ఐపీఎల్‌లో సెన్సేషన్ క్రియేట్ చేసిన విషయం తెలిసిందే. ఆ 14 ఏళ్ల కుర్రాడు.. ఈ యేటి ఐపీఎల్‌లో సెంచరీ చేశాడు. రాజస్థాన్ రాయల్స్ తరపున ఆడిన ఆ టీనేజర్‌ను ఇవాళ ప్రధాని మోదీ కలుసుకున్నారు.ప్రధాని మోదీని కలిసిన సమయంలో.. ఆయన పాదాలను తాకి ఆశీర్వాదం తీసుకున్నాడు వైభవ్. యంగ్ క్రికెటర్‌ను కలిసిన విషయాన్ని ప్రధాని మోదీ తన ఎక్స్ అకౌంట్‌లో పోస్టు చేశారు. యువ సంచలన క్రికెటర్, అతని కుటుంబాన్ని పాట్నా ఎయిర్‌పోర్టులో కలుసుకున్నట్లు ఆ పోస్టులో రాశారు. వైభవ్ క్రికెట్ నైపుణ్యాన్ని యావత్ దేశం కీర్తిస్తున్నదని పేర్కొన్నారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలు అందుకోవాలని కోరుకుంటున్నట్లు మోదీ తెలిపారు.

## ఇంటి కిటికీలో నుంచి నోట్ల వర్షం



ప్రజా గొంతుక డెస్క్ ఒడిశాలోని భువనేశ్వర్‌లో రాష్ట్ర గ్రామీణాభివృద్ధి శాఖలో రోడ్ ప్లాన్ చీఫ్ ఇంజనీర్‌గా బైకుంఠ నాథ్ సారంగి అనే వ్యక్తి ఉద్యోగం చేస్తున్నారు.ఆయనకు చెందిన 7 ప్రాంతాలపై శు క్రవారం (మే 30) విజిలెన్స్ అధికారులు ఆకస్మిక దాడులు నిర్వహించారు. ఈ దాడిలో అతడి నివాసం నుంచి రూ.2 కోట్లకు పైగా నగదును స్వాధీనం చేసుకున్నారు. దీనిపై దర్యాప్తు జరుగుతోంది.ఒడిశాలోని అంగుల్, భువనేశ్వర్, పిపిలి (పూరి) లోని ఏడు ప్రదేశాలలో ఏకకాలంలో జరిపిన దాడుల్లో విజిలెన్స్ విభాగం దాదాపు రూ.2.1 కోట్ల నగదును స్వాధీనం చేసుకుంది. ముందే విషయం తెలుసుకున్న సారంగి.. విజిలెన్స్ అధికారులు వచ్చేసరికి తన ఫ్లాట్ కిటికీలోంచి రూ.500 నగదు కట్టలను వీధిలోకి విసిరి పారవేసేందుకు ప్రయత్నించాడు.అనంతరం సాక్షుల సమక్షంలో ఆ నోట్ల కట్టలను అధికారులు స్వాధీనం చేసుకున్నారు.

## పార్టీని కాపాడుకోవాలనే లేఖ



ప్రజా గొంతుక డెస్క్ బిజేపీతో బీఆర్ఎస్ కలవడమంటే లిక్కర్ నేరాన్ని అంగీకరించినట్లు అవుతుందని ఎమ్మెల్సీ కవిత అన్నారు. మంచిర్యాలలో కవిత మీడియాతో చిట్‌చాట్‌లో పాల్గొన్నారు.తనకు ప్రత్యేక ఎజెండా లేదని, కేసీఆర్‌ను ఎవరేమన్నా సరే ఊరుకోబోనని కవిత చెప్పారు. పార్టీని కాపాడుకోవాలనే లేఖ రాశానని తెలిపారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ విషయంలో కేసీఆర్‌కు నోటీసులు ఇస్తే బీఆర్ఎస్ నేతలు ఎందుకు స్పందించడం లేదని నిలదీశారు. తాను రాసిన లెటర్‌ను బయటకు వచ్చేలా చేసిన వారిని పట్టుకోవాలని అన్నారు.ఆపరేషన్ కగార్ పేరుతో బీజేపీ దుశ్చర్యలకు పాల్పడిందని, నంబాల కేశవ్ రావు ఎన్‌కౌంటర్ విషయంలో మానవత్వం లేకుండా కేంద్రం వ్యవహరించిందని చెప్పారు. మృతదేహానికి అంతిమ సంస్కారాలు కూడా చేయనివ్వకపోవడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు.ఆపరేషన్ కగార్ ఆపాలని పదేపదే విజ్ఞప్తి చేశామని చెప్పారు. ఎన్‌కౌంటర్‌లో చనిపోయిన మావోల కుటుంబాలుబాధపడుతున్నాయని కవిత తెలిపారు.

## ప్రతి నియోజకవర్గంలో ఒక పారిశ్రామిక పార్క్

ప్రజా గొంతుక డెస్క్ ప్రతి నియోజకవర్గంలో ఒక పారిశ్రామిక పార్క్ ఏర్పాటు చేస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు. పారిశ్రమలను ప్రోత్సహించి బిజినెస్ ప్రారంభమైతేనే ఆదాయం పెరుగుతుందని అన్నారు.అప్పుడే సంక్షేమ కార్యక్రమాలు ప్రజలకు ఇవ్వగలమని పేర్కొన్నారు. ఇప్పుడు చాలా సంస్థలు పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వస్తున్నాయని తెలిపారు. బిజినెస్ సెక్టార్లో ఉన్న భయాలు తొలగించే ప్రయత్నం మహానాడు వేదికగా చేశామని వెల్లడించారు. దిల్లీలో జరిగిన సీఐఐ వార్షిక మీటింగ్లో ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడారు. ఏపీ ప్రభుత్వ విధానాలు, పెట్టుబడుల అవకాశాలు వచ్చిన వాళ్లకు వివరించారు.175 నియోజకవర్గాల్లో పారిశ్రామిక పార్కు ఏర్పాటు చేయబోతున్నామని సీఎం చంద్రబాబు ప్రకటించారు.






## బడి ఈడు పిల్లలను ప్రభుత్వ బడుల్లో చేర్పించాలి.

### -మల్లకల్ మండల విద్యాధికారి జి.సురేష్,

జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి మే 30 (ప్రజా గొంతుక ):పాఠశాల విద్యాశాఖ అధికారుల ఆదేశాల మేరకు స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మల్దకల్ నందు నేడు బడిబాట 2025-26 లో గ్రామ యువజనులతో సమా వేశం ఏర్పాటు చేయడ మైనది.ఈ సమావేశంలో పాఠశాల మండల విద్యాధికారి జి.సురేష్ మాట్లాడు తూ గ్రామంలోని బడి ఈడు పిల్లలను,బడి ఈడు ఉండి బడి బయట ఉండే వారిని ప్రభుత్వ బడుల్లో చేర్పించాలని కోరారు.మీ పిల్లలను,మీ పరిసర ప్రాంతాలలోని పిల్లలను ప్రభుత్వ బడుల్లో చేర్పించాలని యువజనులను కోరారు .ప్రభుత్వ బడుల్లో, ప్రైవేటు బడుల కంటే అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు, డిజిటల్ క్లాస్లు,ఐ ఎఫ్ బి ప్యానెల్ బోర్డు, కంప్యూటర్ ల్యాబ్ , మొదలగు మెరుగైన సౌకర్యాలు ఉన్నాయని ,చదువులో వెనుకబడిన విద్యార్థుల పై ప్రత్యేక శ్రద్ధ వహిస్తామనితెలిపారు.ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి శ్రీ జి సురేష్ ఉపాధ్యాయు లు జాకీర్ హుస్సేన్, గ్రామ యువజనులు పాల్గొన్నారు

## ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని

### అడ్మిని అధికారికి ఏవో జగన్. కు మెమొరండమిచ్చిన జేఏసీ నాయకులు



భువనగిరి మే 30 ప్రజా గొంతుక ప్రతినిధితెలంగాణ రాష్ట్ర సాధన కోసం పోరాటాలు చేసిన ఉద్యమకారులకు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరుతూ తెలంగాణ ఉద్యమకారుల జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో పరిపాలన అధికారి ఏవో జగన్. మోహన్ ప్రసాద్ కు మెమోరండం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు సంగిశెట్టి క్రిస్టఫర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం జూన్ 2వ తారీఖు నాడు ఉద్యమకారులకు.ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు ఉద్యమకారులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి ప్రభుత్వ మరోచరిత్ర తిరగరాయాలని ఆయన అన్నారు జార?ండ్ రాష్ట్రంలో ఇచ్చినట్లుగానే మన రాష్ట్రంలో 250 గజాల ఇంటి స్థలంతో పాటు ప్రతినెల 30 వేల రూపాయలు పెన్షన్ ఇవ్వాలని వారు అన్నారు.. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శి బాకారం లావణ్య భువనగిరి మండల అధ్యక్షులు కొండాపురం శ్రీనివాస్ వలిగొండ మండల అధ్యక్షులు గాజుల యాదగిరి. సీనియర్ నాయకురాలు రత్నపురం పద్మక్క. జిల్లా ప్రధాన కార్యదర్శి గంధ మల్ల శ్రీనివాస్. జిల్లా కార్యదర్శి పొట్ట. కిరణ్. రాష్ట్ర మహిళా కార్యదర్శి పిట్టల విజయలక్ష్మి సీనియర్ నాయకులు కొత్త రామచంద్రర. గంగాధర్ సత్తయ్య అల్లంపల్లి శంకరయ్య. ఏ స్వామి. రత్నం యాదగిరి. కోళ్లపాక మైసయ్య. భూపతి రాములు అల్లంపల్లి లక్ష్మయ్య. కానుకుంట్ల పుష్పలత. గంధ మల్ల గోపాలు. తదితరులు పాల్గొన్నారు.

## యువత గంజాయి,పొగాకు వంటి మత్తు పదార్థాలకు అలవాటు కాకూడదు...



జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి మే 30 ( ప్రజా గొంతుక):శుక్రవారం ఐడిఓసి లోని తమ ఛాంబర్ లో మాదక ద్రవ్యాల నిర్మూలనకు నార్కోటెక్ కోఆర్డినేషన్ కమిటీ సమావేశంలో సంబంధిత అధికారులతో మాట్లాడారు. జిల్లాలో నిషేధించబడిన మత్తు పదార్థాల సరఫరా లేకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలన్నారు. విద్యార్థి జీవిత ఆరంభంలోనే పొగాకు, సిగరెట్,మత్తు పదార్థాల వలన బానిసత్వం కలుగకుండా, అవగాహనతో పాటు చర్యలు తీసుకోవాలన్నారు.విద్యార్థుల ప్రవర్తన,మనోవృత్తి పై విద్యాశాఖ, తల్లిదండ్రులు జాగ్రత్తగా గమనిస్తూ, వారు చెడు అలవాట్ల వైపు మళ్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. మత్తుపదార్థాలను వినియోగిస్తున్న కొంతమంది యువకులను గుర్తించి వారికి కౌన్సిలింగ్ కూడా నిర్వహించామని డీఎస్పీ తెలిపారు. మాదక ద్రవ్యాలపై అవగాహన పెంపొందించేందుకు పోలీసు, ఎక్సైజ్ శాఖలు విద్యాశాఖతో కలిసి కళాశాలలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. జిల్లాలో గంజాయి సాగు జరుగకుండా అధికారులు సమన్వయంతో పర్యవేక్షించాలని తెలిపారు.ఈ సమావేశంలో డి.ఎస్.పి మొగలయ్య,డీ.డబ్ల్యు.సునంద , ఎఫ్.ఆర్.ఓ పర్వేజ్ అహ్మద్, ఎక్సైజ్ సబ్ ఇన్స్పెక్టర్ శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

## దేవపూర్ ఓరియంట్ సిమెంట్ గుర్తింపు ఎన్నికల్లో ఆదివాసి కార్మిక సంఘం అభ్యర్థిగా విక్రమ్ రావు

### ముగ్గురు ఆదివాసి ఎమ్మెల్యేలు వివేక్ వినోద్ బొజ్జు ల మద్దతు





ప్రజా గొంతుక న్యూస్ (ఉమ్మడి జిల్లా బ్యూరో మామిడాల రవీందర్)బెల్లంపల్లి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శుక్రవారం బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ చెన్నూర్ ఎమ్మెల్యే డాక్టర్ వివేక్ వెంకటస్వామి ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మా బొజ్జు పటేల్ మీడియా సమావేశంలో మాట్లాడుతూజూన్ నెలలో జరిగే దేవాపూర్ ఓరియంట్ సిమెంట్ కంపెనీ గుర్తింపు సంఘం ఎన్నికలలో కాసిపేట మండలానికి చెందిన మాజీ వైస్ ఎంపీపీ విక్రమ్ రావు. ఆదివాసి యూనియన్ అభ్యర్థిగా ఖరారు చేసినామని పేర్కొన్నారు ముగ్గురు ఎమ్మెల్యేల ఉమ్మడి అభ్యర్థి విక్రమ్ రావు అని తెలిపినారుబెల్లంపల్లి ఎమ్మెల్యే వినోద్ మాట్లాడుతూ కాసిపేట మండలం దేవపూర్ ఓరియంట్ సిమెంట్ కంపెనీలో జరగనున్న లోకల్ ఓరియంట్ సిమెంట్ ఎంప్లాయిమెంట్ వర్కర్స్ యూనియన్ ఎన్నికలలో పుస్కూరి విక్రమ్ రావు ను బలపరుస్తున్నాంబారి మెజార్టీ తో గెలిపించాలి కార్మిక సోదరులను అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తాం ఓరియంట్ కంపెనీ కార్మికుల అభివృద్ధికి ప్రభుత్వం నుడి నిధులు తీసుకొస్తాం అని అన్నారుచెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ ఆ రోజుల్లో లక్ష మంది ఉద్యోగాలు కాపాడింది మా నాన్నగారైన స్వర్గీయ మాజీ కేంద్రమంత్రి (కాకా) వెంకటస్వామి ఎమ్మెల్యేగా మేము గెలిచిన తర్వాత హింస లేకుండా పాలన చేస్తున్నాముకార్మికుల కోసం కొట్లాడిన ఫ్యామిలీ మాది భూ దందా ఇసుక దందా సెటిల్మెంట్ మాఫియాను దూరం పెట్టాను అని పేర్కొన్నారుఖానాపూర్ ఎమ్మెల్యే వెల్మ బొజ్జు మాట్లాడుతూ దేవాపూర్ సిమెంట్ కంపెనీ ఆవరణంలో ఆదివాసులు ఎక్కువ ఉంటారుమా వాళ్ళను గౌరవించిన్యాయం చేయండిఆదివాసి యూనియన్ అధ్యక్షునిగా పోటీ చేస్తున్న విక్రమ్ కు సపోర్ట్ చేయాలని ఆదివాసి నాయకులకు పిలుపునిచ్చారుఈ కార్యక్రమంలో కార్మికులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, తాజా మాజీ ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు

## జూన్ 3 నుండి 20 వరకు జరిగే భూ భారతి సదస్సు




జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి మే 30 ( ప్రజా గొంతుక):శుక్రవారం ఐ.డి.ఒ.సి సమావేశ మందిరంలో భూ భారతి రెవెన్యూ సదస్సుల పై తహశీల్దార్లు, డి.టి లు,ఆర్.ఐ.లకు అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భూమికి సంబంధించిన అన్ని సమస్యలను పరిష్కరించడమే ప్రభుత్వ ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు. ధరణి స్థానంలో భూ భారతి చట్టం అమలు చేస్తున్నట్లు తెలిపారు.కొత్త చట్టం ద్వారా రిజిస్ట్రేషన్,ముటేషన్, నిషేధిత భూములు,ఆర్ ఓ ఆర్ మార్పులు- చేర్పులు, వారసత్వ భూములు,సాదా బైనామాలు, ఓ.ఆర్.సి వంటి సేవలు సులభతరం అవుతుందని తెలిపారు.జిల్లాలో ఇటిక్యాల మండలంలో భూ భారతి పైలట్ ప్రాజెక్టుగా విజయవంతంగా నిర్వహించి,దరఖాస్తులు స్వీకరించి సమస్యలు పరిష్కరిస్తున్నామని తెలిపారు. జూన్ 3 నుండి 20 వరకు భూ భారతి రెవెన్యూ సదస్సులు అన్ని గ్రామపంచాయతీలలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు.భూ భారతి కార్యక్రమంలో పాల్గొనే అధికారులందరికి చట్టాలు, నిబంధనలు,షెడ్యూల్ విషయాలలో పూర్తిఅవగాహనఉండాలన్నారు.రెవెన్యూ సదస్సుల నిర్వహణకు తహసీల్దార్లు గ్రామాల వారిగా షెడ్యూల్ రూపొందించి పంపాలని ఆదేశించారు.జూన్ 3 నుంచి జరిగే రెవెన్యూ సదస్సుకు మండలం నుండి రెండు బృందాలు ఏర్పాటు చేసుకొని రోజుకో ఒక గ్రామాన్ని సందర్శించి,ఉదయం నుండి సాయంత్రం వరకు రెవెన్యూ సదస్సులు ఏర్పాటు చేయాల్సి ఉంటుందన్నారు.గ్రామంలోనే ఉండి ప్రజల భూ సంబంధిత సమస్యలు,ఫిర్యాదులు, దరఖాస్తులను స్వీకరించి పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు.అసైన్డ్ భూములు ఉన్నచో,వాటిని గుర్తించి తక్షణమే పై అధికారుల దృష్టికి తీసుకురావాలని,వాటిని సి.సి.ఎల్.ఏ కు పంపిస్తామని తెలిపారు.జూన్ 20 వరకు దరఖాస్తులు స్వీకరించి,ఆగస్టు 14కు ముందుగా అన్ని దరఖాస్తులు పరిష్కరించబడాలని సూచించారు.గ్రామంలో సదస్సు జరగబోయే తేదీని ఒక రోజు ముందు ప్రజలకు తెలియజేయాలని,దరఖాస్తు పత్రాలు కూడా ఒక రోజు ముందుగానే పంపిణీ చేయాలని సూచించారు.ప్రతి రోజు సదస్సు పూర్తయ్యాక,వచ్చిన దరఖాస్తులను డేటాఎంట్రీ ఆపరేటర్ ద్వారా డిజిటల్ రూపంలో నమోదు చేయాలని సూచించారు.ప్రతి రోజు సదస్సు పూర్తయిన అనంతరం, బృందాలు జరిపిన వివరాలు మరియు స్పందనలపై పూర్తి నివేదిక జిల్లా కేంద్రానికి అందించాల్సి ఉంటుందని తెలిపాటు.భూ భారతి చట్టంతో తహసీల్దార్ స్థాయి నుంచే అప్పీల్‌కి అవకాశం ఉండటం వల్ల భూ సమస్యలు త్వరగా పరిష్కారమవుతాయని తెలిపారు. రైతులు ఈ అవకాశాన్ని వినియోగించుకుని, తమ భూ సమస్యలకు పరిష్కారం పొందాలని ఆయన పిలుపునిచ్చారు.

## కేంద్ర ప్రభుత్వం వానాకాలం సీజన్ కు పంటలకు ప్రకటించిన మద్దతు ధరలు తెలంగాణ అన్నదాత కు తీవ్ర నిరాశని మిగిల్చాయి........

### ఏ కే ఫౌండేషన్ చైర్మన్, కాంగ్రెస్ నేత కట్టెబోయిన అనిల్ కుమార్



(ప్రజా గొంతుక ప్రతినిధి)షేక్ షాకీర్: నల్లగొండ జిల్లా: మే:30తెలంగాణ రాష్టంలోని రేవంత్ రెడ్డి సారద్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అన్నదాతలకి అండగా జాతీయ వ్యవసాయ ఖర్చుల, ధరల కమిషన్ కి సిఫారస్సు చేసిన మద్దతు ధరలను ప్రకటించని కేంద్ర ప్రభుత్వంపంటల సాగు వ్యయం యేటా 15-20శాతం మేరకు పెరుగుతోంది కూలీలు, యంత్రాలు, విత్తనాలు, ఎరువులు, పురుగుల మందుతో పాటు రవాణా ఖర్చుల పెరుగుదల భారీగా ఉంటుందినాగార్జునసాగర్ నియోజకవర్గం హాలియా పట్టణం లో తన నివాసం లో ఏ కే ఫౌండేషన్ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కట్టెబోయిన అనిల్ కుమార్ మాట్లాడుతూ ఇటీవల కేంద్ర ప్రభుత్వం 2025 -26 వానకాలం సీజన్ కు 14 పంటలకు ప్రకటించిన కనీస మద్దతు ధరలు తెలంగాణ అన్నదాత కి తీవ్ర నిరాశని మిగిల్చాయి అని పెరిగిన ఖర్చులకు అనుగుణంగా పంటలకు ఎక్కువ మొత్తం లో మద్దతు ధరలు లభిస్తాయి అని ఆశపడిన రైతన్న ఆశలు అడి ఆశాలు అయ్యాయి అని. తెలంగాణ రాష్టంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అన్నదాతలకి అండగా జాతీయ వ్యవసాయ ఖర్చుల, ధరల కమిషన్ కి సిఫారస్సు చేసిన కనీస మద్దతు ధరలను ప్రకటించని కేంద్ర ప్రభుత్వం. తెలంగాణ రాష్టం లోని రేవంత్ రెడ్డి సారద్యం లోని కాంగ్రెస్ ప్రభుత్వం వరి కి రూ.3000, పత్తి కి 8,121, మొక్క జొన్న కి 2,900, వేరుశేనగకి 8,000, కందులకి 9,200 ఇలా అన్ని పంటలకి కనీస మద్దతు ధరలను సిపార్సు చేసినది కాని కేంద్ర ప్రభుత్వం వాటిని ఏమి పట్టించుకోకుండా కేవలం వరి కి మద్దతు ధరను రూ.69 పెంచి 2,369 చేసినది అని అన్ని పంటలపైన నామామాత్రపు ధరలను ప్రకటించి మరొకసారి వ్యవసాయ రంగం పైన కేంద్ర ప్రభుత్వం పైన తన వైఖరిని విధానాని చాటి చెప్పింది అని వ్యవసాయ రంగం మరియు వాటి అనుబంధ రంగాలని నిర్వీర్యం చేస్తూ కార్పొరేట్ వ్యవస్థలకి అప్పాజెప్పాలని చూస్తుంది అని దీనిని ప్రతి ఒక్కరూ గమనించలని అదే విధంగా మరొకసారి కేంద్ర ప్రభుత్వం పంటల కనీస మద్దతు ధరలను పరిశీలన చేసి రైతులకి మేలు చేసే విధంగా ధరలు ప్రకటించాలని ప్రస్తుతం వ్యవసాయ ఖర్చులు చాలా పెరిగాయి అని కూలీలు, విత్తనాలు,యంత్రాలు, పురుగుల మందులు, ఎరువుల మందులు ప్రతి యెడు 20 శాతం ఖర్చులు పెరుగుతున్నాయి కావున రైతులకి మేలు చేసే విధంగా ప్రభుత్వ పాలసీలు ఉండాలని కోరారు.

# ఇబ్బందుల్లో పిల్లిగుండ్ల కాలనీవాసులు...



జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి మే 30 (ప్రజా గొంతుక ):వర్షాకాలంలో రైల్వే అండర్ బ్రిడ్జి క్రింద వర్షపు నీరు చేరడంతో పిల్లిగుండ్ల వాసులకు తీవ్ర ఇబ్బంది నెలకొంది. కాలనీలోకి వెళ్లడానికి ప్రస్తుతం ఉన్న రోడ్డు రైల్వే బ్రిడ్జి కింద నుండి వెళుండగా వర్షపు నీరు మడుగుల చేరడంతో తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. దీనితో కాలనీవాసులు అవుటర్ రింగ్ రోడ్డు నుండి గద్వాల పట్టణానికి రావాల్సి వస్తున్నది. అంతేగాక రాత్రివేళ విద్యుత్ సరఫరా లేకపోవడంతో ఈ రహదారి గుండా వచ్చేవారు అవస్థలు పడుతున్నారు అలాగే సంబంధించిన అధికారులు మరమ్మతులు చేయాలని గద్వాల్ పట్టణ ప్రజలు కోరారు.



# నూతన వదువరులను ఆశీర్వదించిన...

జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి 31 (ప్రజా గొంతుక): అలంపూర్ నియోజకవర్గం అయిజ మండలం సంకాపురం గ్రామానికి కి చెందిన అయిజ మండల నమస్తే తెలంగాణ విలేకరి వెంకట్రాముడు యదవ్ అన్న కీ.శే జి చిన్న వీరభద్రప్ప యాదవ్ కుమారుడు (నవిన్ కుమార్ వెడ్స్ పరిమళ ల)శ్రీ అలంపూరేశ్వరస్వామి దేవాలయం నందు వివాహ వేడుకకు హజరై నూతన వధూవరును వధూవరులను అక్షింతలు వేసి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కేశవరం మాజీ సర్పంచ్ ఠాగూర్ కృష్ణ, పులికల్ భీమన్న, రాజు, వీరేష్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## చెన్నూర్ లో బస్తీ దవాఖానా ప్రారంభించిన చెన్నూర్ ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి



ప్రజా గొంతుక న్యూస్ ( ఉమ్మడి జిల్లా బ్యూరో మామిడాల రవీందర్)చెన్నూరు పట్టణంలో శుక్రవారం ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి13 లక్షల రూపాయల నిధులతో నూతనంగా నిర్మించిన బస్తీ దవాఖానను ప్రారంభించినారుఅనంతరం మాట్లాడుతూమున్సిపాలిటీ ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలని బస్తీ దవాఖానాను ప్రారంభించుకోవడం జరిగింది.నేను ఎమ్మెల్యేగా గెలిచినప్పటి నుండి నియోజకవర్గంలో వైద్యం, అభివృద్ధి పైన దృష్టి సారించాను.దవాఖానాకు వచ్చే రోగుల పట్ల వైద్య సిబ్బంది మర్యాదగా ఉండాలని రాబోయే వర్ష కాలం దృష్ట్యా సీజనల్ వ్యాధులు ప్రబలకుండా మున్సిపల్ అధికారులు అన్ని చర్యలు తీసుకోవాలని వారికి సూచించినారు ఈ కార్యక్రమంలో సంబంధిత డాక్టర్ సిబ్బంది కాంగ్రెస్ నాయకులు మాజీ ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు

# విత్తనాల దుకాణాల తనిఖీ

ప్రజాగొంతుక/ కేసముద్రం /మే/ 30

కేసముద్రం మండలంలోని పలు విత్తన దుకాణాలను కేసముద్రం మండల టాస్కోర్స్ టీం మండల వ్యవసాయ అధికారి కేసముద్రం మరియు స్టేషన్ హౌస్ ఆఫీసర్ తనిఖీ చేయడం జరిగింది, పలు దుకాణంలో ఉన్నటువంటి వివిధ రకాల కంపెనీ విత్తనాలు, స్టాక్ రిజిస్టర్లు,బిల్ బుక్కులు,ఇన్వైసులు లైసెన్సులు, స్టార్ బోర్డు, గోదామును తనిఖీ చేయడం జరిగింది, వారు మాట్లాడుతూ డీలర్లు విత్తన చట్టం 1966 ప్రకారం వారి యొక్క క్రయవిక్రయాలు జరుపుకోవాలని, ప్రతి రైతుకు విధిగా బిల్లులు ఇవ్వాలని, ప్రభుత్వం అనుమతి పొందిన విత్తనాలను మాత్రమే రైతులకు అమ్మాలని వారు సూచించారు, రైతులకు కనిపించే విధంగా, లైసెన్సులు,స్టాక్ బోర్డు, మైంటైన్ చేయాలని వారు, సూచించారు, ఎవరైనా డీలర్లు నకిలీ విత్తనాలు అమ్మినట్లు తెలిస్తే, విత్తన చట్టం 1966 ప్రకారం చర్యలు తీసుకుంటామని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో కేసముద్రం మండల స్టేషన్ హౌస్ ఆఫీసర్ మురళీధర్ రాజ్ మండల వ్యవసాధికారి బి వెంకన్న, పోలీస్ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.





# చిన్నారిని ఆశీర్వదించిన డా.కోట రాంబాబు.....

ప్రజా గొంతుక న్యూస్/ మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావుఎర్రుపాలెం మండల కేంద్రంలో గద్దల శ్రీనివాసరావు తమ్ముడు కుమార్తె రత్నశ్రీ నూతన వస్త్రాలంకరణ వేడుకకు జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు డా.కోట రాంబాబు హాజరై చిన్నారిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఎర్రుపాలెం మాజీ ఎంపీపీ దేవరకొండ శిరీష చిరంజీవి, బొబ్బిళ్ళపాటి బాబూరావు, దేవరకొండ శ్రీనివాసరావు, మేకల రమేష్, ముత్యాల రావు, బాబూరావు, మోహన్ తదితరులు పాల్గొన్నారు




# ఎంపీ వద్దిరాజును సత్కరించిన కాపు సంఘంయువ నాయకులు

30/05/2025

బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్,రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్రను కాపు సంఘం యువ నాయకులు శాలువాతో సత్కరించారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన కాపు యువ నాయకులు గనిశెట్టి అరవింద్,ఒంటెద్దు ఫణి,పంతుల హేమంత్,మూర్తి,సుబ్బరాజులు ఎంపీ రవిచంద్రను శుక్రవారం మధ్యాహ్నం హైదరాబాద్ బంజారాహిల్స్ ఎమ్మెల్యే కాలనీలోని క్యాంప్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు.

## ఆర్కే ఫౌండేషన్ అనాధ ఆశ్రమంలో అన్నదానం

ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు




బోనకల్ మండలం కలకోట గ్రామ వాస్తవ్యులు ఆర్కే ఫౌండేషన్ నిత్యాన్నదాత.శ్రీ యామాల రాజు (మధిర ప్రభుత్వ ఆసుపత్రి )మణి గార్ల కుమార్తెడాక్టర్.యామాల .సౌమ్య(న్యూరాలజీ) పుట్టినరోజు సందర్భంగా ఆర్కే ఫౌండేషన్ అనాధ ఆశ్రమంలో మహోన్నతమైన అన్నదానం నిర్వహించారు వారి కుటుంబ సభ్యులు. ఈ సందర్భంగా పుట్టినరోజు వేడుకలు జరుపుకుంటున్న డాక్టర్ యామాల సౌమ్యకు అభినందనలు తెలియజేస్తూ అన్నదానం నిర్వహించిన శ్రీ యామాల రాజు మణి కు మరియు పెద్ద కుమార్తె ప్రీతి కి ఆర్కే ఫౌండేషన్ అనాధ ఆశ్రమ నిర్వాహకులు దోర్నాల రామకృష్ణ జ్యోతి కృతజ్ఞతలు తెలియజేశారు.

# పదవీ విరమణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

1104 ఎంప్లాయిస్ యూనియన్ టౌన్ టూ సెక్షన్ నాయకులు నన్నూరు వెంకటరెడ్డి

ప్రజా గొంతుక న్యూస్,(మే30) సూర్యాపేట:

జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ పక్కన నేడు జరిగే తన పదవీ విరమణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని 1104 ఎంప్లాయిస్ యూనియన్ టౌన్ టు సెక్షన్ నాయకులు నన్నూరు వెంకటరెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 23 సంవత్సరాలుగా విద్యుత్ శాఖలో వివిధ హెూదాల్లో విధులు నిర్వర్తించానని నేడు లైన్ మెన్ గా పదవి విరమణ చేస్తున్నానని ఈ కార్యక్రమానికి 1104 విద్యుత్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు, మిత్రులు, అభిమానులు, శ్రేయోభిలాషులు, అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయగలరని కోరారు.



# ప్రముఖులకు ఆహ్వాన పత్రికలు అందజేత.

శివంపేట. ప్రజా గొంతుక న్యూస్,మే 30:



మెదక్ జిల్లా.శివంపేట మండలం, పిల్లుట్ల గ్రామ శివారులో వెలిసిన శ్రీశ్రీశ్రీ రేణుక ఎల్లమ్మ నూతన ఆలయ నిర్మాణ ప్రతిష్టాపన మహెూత్సవానికి ముఖ్య అతిథిగా జాతీయ బీసీ నాయకులు, ప్రముఖ సంఘ సేవకులు బండారి గంగాధర్ ఆధ్వర్యంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో మల్కాజ్గిరి మాజీ శాసనసభ్యులు కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు మైనంపల్లి హనుమంతరావు గారిని మరియు తెలంగాణ రాష్ట్ర సాంస్కృతిక సారథి చైర్పర్సన్ డా.గద్దర్ వెన్నెల కు అలాగే నర్సాపూర్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే చిలుముల మదన్ రెడ్డి కీ ప్రజా ప్రతినిధులకు ఆహ్వాన పత్రిక అందజేసి ముఖ్య అతిథిగా ఆహ్వానించడం జరిగింది.అలాగే 4,5,6,7 తేదీల్లో జరగబోయే ఉత్సవాల్లో పాల్గొని అమ్మవారి దర్శన భాగ్యం చేసుకొని అమ్మవారి ఆశీస్సులు పొందాలని గౌడ సంఘం సభ్యులు కోరడం జరిగింది.ఈ కార్యక్రమంలో బుర్ర పోచ గౌడ్, మాజీ ఉపసర్పంచ్ బుర్ర మహేష్ గౌడ్,బుర్ర తిరుపతి గౌడ్, బుర్ర సత్యం గౌడ్, బొందిల శ్రీనివాస్ గౌడ్, బుర్ర ఆంజనేయులు గౌడ్, మాలల హక్కుల సాధన సమితి వ్యవస్థాపక అధ్యక్షులు బొమ్మల మైసయ్య . బిజీఆర్ యువసేన అధ్యక్షులు కుమ్మరి నాగరాజు, పెద్దపులి వినయ్ తదితరులు పెద్దలు పాల్గొన్నారు.



# చెట్లను పెంచండి, పర్యావరణాన్ని కాపాడండి

రైతులకు కృషి విజ్ఞాన కేంద్రం అవగాహన

ప్రజా గొంతు పై న్యూస్ మే 30,/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

(పాల్వంచ ) పర్యావరణ పరిరక్షణ, మెరుగైన వ్యవసాయ పద్ధతులపై రైతులకు అవగాహన కల్పించే ఉద్దేశంతో “రైతు ముంగిట్ల శాస్త్రవేత్తలు, అన్నదాతల అవగాహన కార్యక్రమం” పాల్వంచ మండలంలోని జగన్నాధపురం గ్రామంలో జరిగింది. ఈ కార్యక్రమానికి కృషి విజ్ఞాన కేంద్రం ప్రోగ్రాం కోఆర్డినేటర్ డా. వి. లక్ష్మి నారాయణమ్మ మరియు ఉద్యాన శాస్త్రవేత్త శివ హాజరై రైతులకు పర్యావరణ ప్రాముఖ్యతను వివరించారు. ఈ సందర్భంగా డా. వి. లక్ష్మి నారాయణమ్మ మాట్లాడుతూ, వర్షాలు సకాలంలో కురవాలన్నా, పర్యావరణం కాలుష్య రహితంగా ఉండాలన్నా చెట్ల ప్రాముఖ్యత ఎంతో ఉందని ఉద్ఘాటించారు. మన జిల్లాలో సరైన వర్షపాతం నమోదవుతున్నప్పటికీ, సరైన రోజులలో కురవకపోవడం వల్ల రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆమె తెలిపారు. కురిసిన వర్షం వృథాగా పోకుండా రైతులు తమ పంట పొలాల్లో నీటి కుంటలు నిర్మించుకోవాలని సూచించారు. ఉద్యాన శాస్త్రవేత్త శివ మాట్లాడుతూ, రైతులు తమ పొలాల్లో మునగ, వెదురు, ఆయిల్ పామ్ వంటి పంటలను పండిస్తే లాభదాయకంగా ఉంటుందని వివరించారు. ఈ పంటలు తక్కువ నీటితో అధిక దిగుబడిని అందిస్తాయని, తద్వారా రైతులు ఆర్థికంగా లబ్ధి పొందవచ్చని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్వంచ మండల వ్యవసాయ అధికారి శంభోశంకర్, విస్తరణ అధికారి సత్యనారాయణ మరియు 78 మంది రైతు సోదరులు పాల్గొన్నారు. ఈ అవగాహన కార్యక్రమం రైతులు పర్యావరణ పరిరక్షణతో పాటు ఆధునిక వ్యవసాయ పద్ధతులపై అవగాహన పెంచుకోవడానికి ఎంతగానో తోడ్పడిందని పలువురు అభిప్రాయపడ్డారు.

# ఇందిరా డైరీ లబ్ధిదారులతో జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి ముఖాముఖి

ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు



మధిర మండలం సిరిపురం వంగవీడు గ్రామాలలో జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ బి శ్రీనివాసరావు ఇందిరా డైరీ లబ్ధిదారులతో పశుగ్రాసల ఆవశ్యకత గేదెల ఎంపిక, అధిక పాల ఉత్పత్తికి తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి మండల పశు వైద్యాధికారి డాక్టర్ ఉమా కుమారి ఆధ్వర్యంలో గ్రామ దీపికల సమక్షంలో కలవడం జరిగింది ఈ సందర్భంగా డా బి శ్రీనివాసరావు మాట్లాడుతూ లబ్ధిదారులు పశుగ్రాసాల కొరత లేకుండా పెంపకం చేపట్టినట్లయితే ప్రభుత్వ పాల కేంద్రాలకు పాలు పంపిణీ అధికంగా చేయవచ్చు అని తెలుపుతూ వారి సందేహాలను నివృత్తి చేసి తగు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఇందిరా డైరీ లబ్ధిదారులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఉద్యమ కళాకారుల సంఘం రాష్ట్ర కమిటీ ఏర్పాటు

రాష్ట్ర అధ్యక్షులుగా దరువు అంజన్న రాష్ట్ర చైర్మన్ గా అన్వోజు వెంకటేష్
వర్కింగ్ ప్రెసిడెంట్ గా నకరికంటి కిరణ్ ప్రజా గొంతుక హైదరాబాద్



తెలంగాణ ఉద్యమంలో క్రియాశీలకంగా ఆడి పాడి తెలంగాణ రావడంలో కీలక పాత్ర వహించింది కళాకారులే అని చైర్మన్ గా ఎన్నికైన అనూవొజు వెంకటేష్ అన్నారు, హైదరాబాదులో జరిగిన రాష్ట్రస్థాయి విస్తృత స్థాయి సమావేశంలో రాష్ట్ర కమిటీని ఎన్నుకోవడం జరిగింది, అధ్యక్షులుగా ఎన్నుకోబడిన ప్రజా ఉద్యమకారుడు, ఉస్మానియా ఉద్యమ ధీరుడు దరువు అంజన్న మాట్లాడుతూ తెలంగాణ లో కళాకారులకు పెద్దపీట వేస్తానని ప్రగల్భాలు పలికిన టిఆర్ఎస్ ప్రభుత్వం 500 మందికి ఉద్యోగాలు కల్పించి మిగతా అసలైన కళాకారులకు అన్యాయం చేసిందని, పది సంవత్సరాలుగా ఏండనకా,వాననక ఉద్యమాలు కొనసాగిస్తున్న టిఆర్ఎస్ ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వహించిందని, కనీసం ఇప్పుడు ఏర్పడిన కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం నిరుద్యోగ కళాకారులకు ఉద్యోగాలు కల్పించి వారి జీవితానికి భరోసా కల్పిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు, వర్కింగ్ ప్రెసిడెంట్ నకరెకంటి కిరణ్ మాట్లాడుతూ కాంగ్రెస్ మేనిఫెస్టోలో చెప్పిన విధంగా మాట నిలుపుకోవాలని నిరుద్యోగుల జీవితాల్లో వెలుగులు నింపాలని అన్నారు, ఈ సందర్భంగా కమిటీని ప్రకటించారు,తెలంగాణ ఉద్యమ కళాకారుల సంఘం. రాష్ట్ర అధ్యక్షులుగా దరువు అంజన్న,ఉద్యమ కళాకారుల సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు చైర్మన్గా అనువోజు వెంకన్న, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్గా నకరికంటి కిరణ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా గజ్వేల్ ప్రతాప్, రాష్ట్ర ఉపాధ్యక్షులుగా జువ్వాజి ప్రవీణ్, మట్టెడ కవిత, సహాయ కార్యదర్శిగా పేరాల యాదగిరి, పాలాటి రాజు, కోంద్ర కుమార్,ప్రచార కమిటీ కార్యదర్శిలుగా నకిరేకంటి చిరంజీవి, బానోతు నర్మదా, ఎండి హైమద్, గణేష్,సోషల్ మీడియా ఇన్చార్జిలు కొండకూరి రాజు, పాట రాజశ్రీ, పల్లికొండ దత్తు, కోల వెంకట్,సన్నీ సందీప్,సంయుక్త కార్యదర్శిలుగా గుడాల సత్యనారాయణ, పందిరి సైదులు, సిద్దిపేట శ్రీనివాస్ యాదవ్, సాంస్కృతిక కార్యదర్శిలుగా మోతె రమేష్,గంగాధర్ నాయక్,పాట మహేష్, దబిడ పుష్పలత, కొంకటి రాజేశ్వరి, పరకాల రామా, కోశాధికారులుగా ఎండి సలీం, మహంకాళి శారద, కార్యవర్గ సభ్యులుగా కలవేని కృష్ణవేణి, రానింగు సరస్వతి, అమ్రాస్ చిట్టిబాబు, డోంగ్రి సంతోష్,గణేష్, పిట్టల ఉమాపతి, శ్రీనివాస్ యాదవ్, తదితరులను ఎన్నుకొన్నారు.

# తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ యొక్క డిమాండ్లు తో కూడిన మెమొరండంను..

జిల్లా అదనపు కలెక్టర్కు లక్ష్మీనారాయణకు అందజేశారు.-జీ.నరసింహులు , టి పద్మ జేఏసీ జిల్లా ప్రధాన కార్యదర్శి,
జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి 30 (ప్రజా గొంతుక):



జెఏసిమెమోరాండంనుజోగులాంబ గద్వాల జిల్లా కలెక్టర్ కి సమర్పించడం జరిగిందిజి. నరసింహులు విధంగా కలెక్టర్ తో మాట్లాడడం జరిగింది అయ్యా తెలంగాణ ఉద్యమ పోరాట త్యాగాల చరిత్ర తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కోసం 1967 నుండి 1968 లోగా మొదలైన ముల్కి ఉద్యమం నుండి 2014 వరకు సాగిన పోరాటాల ఫలితంగా సిద్ధించింది. తెలంగాణ తొలి దశ ఉద్యమంలో యువ కిశోరాలు 369 మంది మరియు మలిదశ ఉద్యమంలో 1200 మందికి పైగా వీరులు అమరులైనారు. ఈ అమరుల ఉద్యమకారుల త్యాగాల ఫలితంగా సిద్ధించిన తెలంగాణ రాష్ట్రంలో ఉద్యమకారుల బతుకులు చిద్రరమైపోయినాయి. ఆర్థికంగా, ఆరోగ్యంగా, వృత్తిపరంగా, నష్టపోయినారు. కావున ఈ ప్రభుత్వమైనా ఉద్యమకారులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి, నిధులు కేటాయించి ఆదుకోవలసిన బాధ్యత ప్రభుత్వానిది, కావున మా డిమాండ్స్ నెరవేరుస్తారని ఆకాంక్షిస్తూ విజ్ఞప్తి చేస్తున్నాం. పాల్గొన్నవారు టి. పద్మ మల్లకల్ మండలం జేఏసీ ప్రధాన కార్యదర్శి , ప్రసన్న జనరల్ సెక్రెటరీ గద్వాల్ ఇంకా తదితరులు పాల్గొనడం జరిగిందిడిమాండ్లు తెలంగాణ ఉద్యమకారులను గుర్తించి ప్రభుత్వం గుర్తింపు కార్డులు జారీ చేయాలి తెలంగాణ ఉద్యమకారులకు 2500 గజాల ఇంటి స్థలముతో పాటు నాలుగు గదులు ఇల్లు నిర్మించి ఇవ్వాలి తెలంగాణ ఉద్యమకారులకు నెలకు 30,000 రూపాయలు గౌరవేతనాన్ని ప్రతినెల ఇవ్వాలి మలిదశలో అమరులైన 1200 మంది లో కొందరికి సహాయం గత ప్రభుత్వం చేయగా మిగిలిన కుటుంబాలకు 10 లక్షలు నగాలు ప్రభుత్వ ఉద్యోగము ఇవ్వాలి తొలిదశ ఉద్యమకారుల కుటుంబాలకు కూడా ఆర్థిక ఉద్యోగ అవకాశాలు కల్పించాలి అమరవీరుల సాంస్కృతి వనం ను 100 ఎకరాలల్లో ఏర్పాటు చేయాలి ఉద్యమకారుల అమరుల కుటుంబాలకు ఇఎస్ఐ సౌకర్యం కల్పించాలి.తెలంగాణ ఉద్యమకారులకు ఉచిత బస్సు పాసులు అందజేయాలి ప్రభుత్వ పథకాలలో ఉద్యమకారు ఉద్యమకారుల కుటుంబాలకు విద్య ఉద్యోగులలో రాజకీయాలలో 2 శాతం రిజర్వేషన్ కల్పించాలి ఉద్యమకారులు ఆర్థికంగా, మానసికంగా, అన్ని రకాలుగా నష్టపోయి చేసుకునే వృతులు, పనులు పోయినాయి. కనుక వారికి 50 శాతం సబ్సిడీతో కూడిన ఒక కోటి రూపాయల వ్యాపారం నిమిత్తం ఆర్థిక సహాయం ప్రభుత్వమే నేరుగా అందించాలి. తెలంగాణ రాష్ట్ర సాధనలో కీలక పాత్ర వహించిన కళాకారులకు ప్రభుత్వం ఉద్యోగం ,ఉపాధి ,అవకాశాలు కల్పించాలి. సాంస్కృతిక పాలసీని ప్రకటించాలి. తెలంగాణ ప్రతి జిల్లాలోని అమరులైన ఉద్యమకారులకు స్మారక భవనం నిర్మించాలి. ఉద్యమకారులకు 20 లక్షల సామాన్య, ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలి.

# వర్షాకాలం తరుముకు వస్తుంది...

ధాన్యము కొనుగోలు త్వరగా పూర్తి చేయాలి....
ప్రజాగొంతుక (పాపన్నపేట, మే 30)





వర్షాకాలం తరిమికొస్తుందని మండల పరిధిలోని వివిధ ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో కొనుగోలు త్వరగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ సూచించారు ఆయన శుక్రవారం పాపన్నపేట మండల పరిధిలోని మిన్పూర్ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. వర్షాకాలం ముంచుకొస్తుందని త్వరగా ధాన్యం కొనుగోలు పూర్తి చేయాలని ఆయన సూచించారు, ఇప్పటికే మిన్పూర్లో ధాన్యం కొనుగోలులో ఆలస్యమైందని ధాన్యాన్ని వెంట వెంటనే లారీలలో పంపించాలని ఆయన ఆదేశించారు, మిన్పూర్ లో ధాన్యం బస్తాలను వెంటవెంటనే పంపకపోవడం పట్ల నిర్వాహకులపై ఆ సహనం వ్యక్తం చేశారు, మండల పరిధిలోని అన్ని ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో కొనుగోలు దగ్గర పడ్డాయని కేవలం మిన్పూర్ ,కొడపాక ముద్దాపూర్ గ్రామాలలో వెనుకబడినట్లు ఆయన వెల్లడించారు. ఒకవేళ అనుకున్న విధంగా లారీలు అందుబాటులో లేకపోతే మరిన్ని లారీలు తెప్పించుకొని రైతులకు ఏమాత్రం ఇబ్బందులు ఎదురవకుండా ధాన్యాన్ని తరలించాల్సిందిగా కలెక్టర్ సూచించారు. రైతులకు ఇబ్బందులు ఎదురవకుండా ప్రతి ధాన్యం గింజ కొనుగోలు చేయాల్సిందిగా ఆయన సూచించారు.కలెక్టర్ వెంట తాసిల్దార్ సతీష్ కుమార్ తదితరులున్నారు.

# ఎంపీ బలరాం నాయక్ ని మర్యాదపూర్వం కలిసి వినతి పత్రం ఇచ్చిన కోరిపల్లి.

ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు



దళిత వాడలను గ్రామపంచాయతీలుగా ఏర్పాటు చేయాలని మహబూబాబాద్ పార్లమెంట్ మెంబర్ పోరిక బలరాం నాయక్ ని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం సింగరేణి గెస్ట్ హౌస్ లో మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి వినతి పత్రం ఇచ్చిన దళిత సంఘాల నాయకులు వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో గత ప్రభుత్వం గిరిజన తండాలను గ్రామపంచాయతీలుగా ఏర్పాటును స్వాగటించాము అలాగే అత్యధిక జనాభా కలిగిన దళిత వాడలను గ్రామపంచాయతీలుగా ఏర్పాటు చేయాలని మీ వంతు సహకారం అందించాలని విజ్ఞప్తి చేసిన దళిత సంఘాల నేతలు దశాబ్దాల కాలంగా ప్రతి గ్రామంలో ఎన్నో అసమానతలకు గురవుతున్న దళితులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ సబ్ ప్లాన్ నిధులను దారి మళ్లించకుండా దళిత వాడలకు ఖర్చు పెట్టాలని డ్రైనేజీలు వీధిలైట్లు ఎస్సీ కమ్యూనిటీ భవనాలను నిర్మించాలని అలానే మాకు రావలసిన నిధులు బిఆర్ అంబేద్కర్ స్టడీ సర్కిల్ ద్వారా ఫారెన్ కంట్రీస్ లో పెద్ద చదువులు చదువుటకు ఇప్పుడు ఏ పూచీ కత్తులేకుండా బ్యాంకర్స్ ఇచ్చే విధంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని దళిత వాడలను గ్రామ పంచాయతీలుగా ఏర్పాటు చేయటం వలన లక్ష్యం నెరవేరుతుంద ని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమం లో డాక్టర్ కోరిపల్లి శ్రీనివాస్ తెలంగాణ మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర అధ్యక్షులు , బొమ్మెర శ్రీనివాస్ షెడ్యూల్ కులాల హక్కుల పోరాట సమితి వ్యవస్థాపకులు ఈ కార్యక్రమంలో దళిత సంఘాల నాయకులు కుక్క ముడి సంపత్ దేవరకొండ కిరణ్ ఎనగంటి శ్రీను నరసయ్య డేవిడ్ రాజ్ రాములు శివప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# పేదలను ఆదుకోవడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

ప్రజా గొంతుక ఎలిగేడు



ఎలిగేడు మండలంలోని ర్యాకల్ దేవుపల్లి, లాలపల్లి ఎలిగేడు, రావులపల్లి గ్రామాల్లో సిసి రోడ్లు డ్రైనేజీల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసి, అనంతరం ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ముగ్గులు పోసి ఇండ్ల పట్టాలు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయ రమణారావు మాట్లాడుతూ కాంగ్రెస్ పాలనలో ఇందిరమ్మ ఇండ్లను పేదలకు అందజేసిన ఘనత కాంగ్రెస్ పార్టీదేనని ఎమ్మెల్యే అన్నారు. గత ప్రభుత్వంలో ఒక్క పేదవాడికి కూడా ఇండ్లు కట్టలేదని ఎమ్మెల్యే పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం అన్ని పథకాలను అమలు చేసి తీరుతామని అన్నారు. ఎలిగేడు నుండి లాలపల్లి వరకు మూడు కోట్ల రూపాయలతో రోడ్డు నిర్మాణం చేయబోతున్నామని తెలిపారు. లాలపల్లి నుండి చీమలపేటకు వరకు బీటి రోడ్డు పూర్తి చేసుకున్నాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎలిగేడు తాసిల్దార్ యాకన్న, ఎంపీడీవో భాస్కరరావు, ఈఈ హౌసింగ్ అధికారులు, కాంగ్రెస్ పార్టీ ఎలిగేడు మండల అధ్యక్షుడు సామా రాజేశ్వర్ రెడ్డి, సంతోష్ రావు, రాజేశ్వర్ రెడ్డి, వెంకటేశ్వరరావు, సత్తన్న, మనోహర్ రావు, రామచంద్ర రెడ్డి, అంజయ్య, మాజీ,సర్పంచులు, ఎంపిటిసిలు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, లబ్ధిదారులు, తదితరులు పాల్గొన్నారు.......






# ఆదివారం రోజున మండల కేంద్రంలో ఉచిత వైద్య శిబిరం

ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం బచ్చన్నపేట మండల కేంద్రంలో బచ్చన్నపేట చౌరస్తా వద్ద బంగ్లా లో లయన్స్ క్లబ్ ఆఫ్ బచ్చన్నపేట వారి ఆధ్వర్యంలో మెగా ఉచిత వైద్య పరీక్ష శిబిరం ఏర్పాటు చేస్తున్నట్లు మండల లయన్స్ క్లబ్ అధ్యక్షుడు గంగం సతీష్ రెడ్డి తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆదివారం రోజున ఏర్పాటు చేసే ఉచిత వైద్య శిబిరాన్ని బచ్చన్నపేట మండలంలో ఉన్న ప్రతి ఒక్క ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఇందులో న్యూరో,జనరల్, స్కిన్ ,యూరాలజిస్ట్ , నేత్ర వైద్యులు,గైనకాలజిస్ట్ , షుగర్, బిపి పిల్లలకు సంబంధించిన వైద్య బృందం ఆధ్వర్యంలో వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా వారికి మందులు ఇవ్వడం జరుగుతుందని తెలియజేశారు. ఈ సందర్భంగా లయన్ లవ కుమార్ రెడ్డి ,కన్నా పరశురాములు, చందుపట్ల రవీందర్ రెడ్డి ,జయ హరి ,ప్రవీణ్ కుమార్, ఈదులకంటి ప్రతాప్ రెడ్డి, చర్ల శ్రీనివాస్ రెడ్డి, బోడకుంటి మల్లయ్య, మూసిని రాజు, గోపాల్ రెడ్డి లు పాల్గొంటారని తెలియజేశారు.

# మైనంపల్లికి శ్రీ గురు పీఠం ఆహ్వాన పత్రిక అందజేత.

శివంపేట.ప్రజా గొంతుక న్యూస్, మే 30:



మెదక్ జిల్లా. శివంపేట మండల కేంద్రంలోని గూడూరు గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ దత్తాత్రేయ నమః స్వామి కలియుగ అవతార్ల మరియు గురుపరంపర అద్భుత దేవాలయం ఆది వృక్షాల సహిత పంచవటి శ్రీ షిరిడి సాయిబాబా దేవాలయంలో జూన్ 3 4 5 తేదీలలో జరిగే దివ్యమూర్తుల ప్రాణపత్రిక కార్యక్రమానికి రావలసిందిగా కాంగ్రెస్ నాయకులు,మల్కాజ్గిరి మాజీ ఎమ్మెల్యే మైనపల్లి హనుమంతరావు శ్రీ గురు పీఠం ప్రారంభోత్సవ ఆహ్వాన పత్రికను అందజేసిన రాష్ట్ర సభ్యులు శ్రీనివాస్ గౌడ్, రాజ్యం భిక్షపతి, జిల్లా నాయకులు కొడకంచి శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# పలు వివాహ వేడుకలకు హాజరైన గద్వాల ఎమ్మెల్యే..

జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి మే 30 (ప్రజా గొంతుక):



గద్వాల నియోజకవర్గంలోని గట్టు మల్దకల్ మండలాలు పరిధిలోని వివిధ గ్రామాలలో మరియు అయిజ మండలం జరిగిన వివాహ వేడుకలలో కేంద్రంలోని జరిగిన వివాహం వేడుకలు గద్వాల ఎమ్మెల్యే శ్రీ బండ్ల క్రిష్ణ మోహన్ రెడ్డిగారు హాజరై నూతన వధూ వరులకు అక్షింత లు వేసి ఆశీర్వదించిన జరిగినది.అదే విధంగా మల్దకల్ మండల కేంద్రము మండలం యూత్ అధ్యక్షుడు తిమ్మప్ప గారి నూతన గృహప్రవేశానికి ఎమ్మెల్యే హాజర య్యారు.ఎమ్మెల్యే గారి వెంట ఎంపీపీ విజయ్, పిఏ సిఎస్ ఛైర్మన్ తిమ్మారెడ్డి , మాజీ వైస్ ఎంపీపీ వీరన్న, వ్యవసాయ మార్కెట్ యార్డ్ డైరెక్టర్ బజారి, నాయకులు రామకృష్ణ రెడ్డి,చంద్రశేఖర్, అజయ్, వెంకటన్న, రాజాప్ప గౌడ్, సంతోష్, వీరేష్ పరశురాముడు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సువర్ణ విజయ్ వివాహ వేడుకల్లో పాల్గొన్న...

బిఈడి ఛాత్రోపాధ్యాయులు,



జోగులాంబ గద్వాల జిల్లా గద్వాల మండల పరిధిలోని అనంతపూర%శీ% గ్రామం నందు వివాహ వేడుకల్లో పాల్గొని అచ్చింతలు వేసివారు ఆరోగ్య ఐశ్వర్యాలతో ఉండాలని ఆ దేవుని మనసారా కోరుతూ నూతన దంపతుల

కుఅశోక్,మధు,నారాయణలు,శుభాకాంక్షలు తెలియజేశారు.



# నూతన గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న...

మార్కెట్ యార్డ్ మాజీ డైరెక్టర్ నాగర్ దొడ్డి సవారన్న మల్దకల్ ప్రభాకర్,
జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి మే 30( ప్రజా గొంతుక ):

జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండల కేంద్రంలో పెద్ద మల్దన్న ఆహ్వానం మేరకు వారి నూతన గృహ ప్రవేశ కార్యక్రమానికి మార్కెట్ యార్డ్ మాజీ డైరెక్టర్ నాగర్ దొడ్డి సవారన్న,ఎల్లం దొడ్డి మాజీ సర్పంచ్ గోవింద్,మల్దకల్ ప్రభాకర్ తదితరులు కలిసి హాజరై శుభాకాంక్షలు తెలియజేశారు.

# జూన్ ఫస్ట్ న రామకృష్ణాపూర్ లో నిర్వహిస్తున్న సిపిఐ పట్టణ మూడో మహాసభలను జయప్రదం చేయండి

సిపిఐ పట్టణ కార్యదర్శి మిట్టపల్లి శ్రీనివాస్ ప్రజా గొంతుక న్యూస్ ( ఉమ్మడి జిల్లా బ్యూరో మామిడాల రవీందర్)




రామకృష్ణపూర్ సిపిఐ పార్టీ కార్యాలయం లో శుక్రవారం నిర్వహించిన మీడియా సమావేశంలో పట్టణ కార్యదర్శి మిట్ట పెల్లి శ్రీనివాస్ జిల్లా కార్యవర్గ సభ్యులు ఇప్పకాయాల లింగయ్య జిల్లా సమితి సభ్యులు వనం సత్యనారాయణ మాట్లాడుతూ సిపిఐ పార్టీ నిర్వహిస్తున్న మూడవ మహాసభలను విజయవంతం చేయాలని కోరినారు మహాసభలకు ముందు అదే రోజు ఉదయం 10 గంటలకు సూపర్ బజార్ ఠాగూర్ స్టేడియం నుండి సివి రామన్ స్కూల్ వరకు మహా ప్రదర్శన నిర్వహిస్తున్నామని పట్టణం లోని 22 బస్తి శాఖల సమావేశాలు నిర్వహించి నూతన కమిటీ లను ఎంపిక చేయడం జరిగింది ఈ కమిటీ మూడు సంవత్సరాలు కాల పరిమితి అని అలాగే జూన్ 1 న జరిగే పట్టణ మహాసభలో నూతన పట్టణ కమిటీ నీ ఎన్నుకోవడం జరుగుతుంది అని పార్టీ ప్రజా సంఘాల నాయకులు సానుభూతి పరులు అధిక సంఖ్యలో రావాలని కమ్యూనిస్టు పార్టీ 1925 డిసెంబర్ 26న కాన్పూర్ లో ఆవిర్భవించిన నాటి నుండి నేటి వరకు బడుగు బలహీన వర్గాల పేద ప్రజల కార్మిక కర్షకుల కోసం ఎన్నో ఉద్యమాలు చేసి అనేక హక్కులు సాధించినది ఈ మహాసభలకు ముఖ్య అతిథిగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కలవెన శంకర్ సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వాసిరెడ్డి సీతారామయ్య సీపీఐ జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్ పాల్గొనడం జరుగుతుంది అని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో పార్టీ ప్రజాసంఘాల నాయకులుమిట్టపల్లి పౌలు, పెర్క సంపత్ పెండ్యాల కమలమ్మ గాజుల మణెమ్మ మరపెల్లి రవి కుక్క దేవానంద్ గోడిసెల గురవయ్య ఎగుడ మొండి మాదాస్ శంకర్, ఎండి షేకీర్ తదితరులు పాల్గోన్నారు

# అనుమతులులేనిపాఠశాలలపైచర్యలు తీసుకోవాలి

తిగుళ్ళ శ్రీనివాస్ ఎస్ఎఫ్ఐ చౌటుప్పల్ మండల కార్యదర్శి
ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్

భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ చౌటుప్పల్ మండల కమిటీ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి తిగుళ్ల శ్రీనివాస్ మాట్లాడుతూ చౌటుప్పల్ మండలంలో అనుమతులు లేకుండా నడుస్తున్న ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలపై చర్యలు తీసుకోవాలన్నారు.నెల రోజుల క్రితం జిల్లా విద్యాధికారి కి అనుమతులు లేని పాఠశాలలపై ఫిర్యాదు చేయగా వారు స్పందించి ఈ పాఠశాలలకు ఎలాంటి అనుమతులు లేవు ఈ పాఠశాలలపై చర్యలు తీసుకుంటామన్నారు కానీ ఈ చౌటుప్పల్ మండలం తో పాటు జిల్లాలో అనుమతులు లేకుండా వచ్చిన అన్ని పాఠశాలలో జిల్లా విద్యాధికారి కనుసైగల్లో నడుస్తున్నాయనిపిస్తుందని ఆన్నారు. బాధ్యతగా ప్రభుత్వ విద్య అందరికీ అందే విధంగా వివరించాల్సిన బాధ్యులే ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలలకు మారడం సరైనది కాదన్నారు వెంటనే జిల్లా విద్యాధికారిపై జిల్లా కలెక్టర్ చర్యలు తీసుకోవాలన్నారు.ఈ పోటీ ప్రపంచంలో కాలనీలో ఒక బాబు ప్రవేట్ పాఠశాలలో చేరితే మా బాబును ప్రవేట్ పాఠశాలలో చేర్చాలని రంగుల లోకంలో తల్లిదండ్రులు మునిగి వారి రక్తం ధారపోసైన సరే వారి పిల్లలకు నాణ్యమైన విద్య అందించాలని చెప్పి ప్రైవేటు పాఠశాలలకు కష్టాలు ఎదురైనా పంపుతున్న పరుస్తున్నది మార్కెట్లో కొత్త పేరుతో కొత్త కొత్త పాఠశాలలు తీసుకొచ్చి ఇష్టానుసారమైన ఫీజులు నిర్ణయిస్తూ ఉన్నారు ప్రభుత్వం ఫీజు నియంత్రణ చట్టం అమలు చేయాలన్నారు అన్ని పాఠశాలలకు ఒకే ఫీజు ఉండే విధంగా పాఠశాల ఎదుట ఫీజు బోర్డు పట్టిక ఏర్పాటు చేయాలి అన్నారు అదేవిధంగా అకాడమిక్ ప్రారంభంలో అన్ని పాఠశాలల్లో స్టేషనరీ వ్యాపారం అరికట్టాలన్నారు ఈ అనుమతులు లేని పాఠశాలపై చర్యలు తీసుకోకపోతే ఎస్ఎఫ్ఐ గా చౌటుప్పల్ మండల కమిటీగా జిల్లా వ్యాప్తంగా అందరు విద్యార్థి సంఘాలను ఐక్యం చేసి పెద్ద ఎత్తున ఉద్యమాలు నిర్వహించేందుకు సిద్ధంగా ఉన్నామని హెచ్చరించారు



# యువత క్రీడల్లో రాణించాలి

ప్రముఖ వైద్యులు డాక్టర్ దాచేపల్లి సుధీర్ కుమార్
ప్రజా గొంతుక న్యూస్,(మే30) సూర్యాపేట:



యువత క్రీడల్లో రాణించాలని జిల్లా కేంద్రానికి చెందిన మన అమ్మ ఆస్పత్రి వైద్యులు ప్రముఖ డాక్టర్ సుధీర్ కుమార్ అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని కుడకుడ లో జిజేఆర్ సూర్యాపేట నియోజకవర్గం ప్రీమియం లీగ్ 5వ రోజు క్రికెట్ క్రీడలను ప్రారంభించి మాట్లాడారు. ఈ క్రీడలతో స్నేహభావం,శారీరక దారుఢ్యం, మానసిక ప్రశాంతతతో పాటు క్రీడా నైపుణ్యం బయటకు వస్తుందన్నారు. 17 రోజులపాటు జరిగే ఈ క్రీడల్లో గెలుపొందిన వారికి లక్ష రూపాయల మొదటి బహుమతిని మాజీ మంత్రి సూర్యాపేట ఎమ్మెల్యే గుంతకండ్ల జగదీష్ రెడ్డి, 50వేల ద్వితీయ బహుమతిని ప్రముఖ డాక్టర్ దాచేపల్లి సుధీర్ కుమార్,శ్రీకాంత్, 30వేల మూడో బహుమతిని మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ పెరుమాళ్ళ అన్నపూర్ణ ఇవ్వనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా సుదీర్ కుమార్ టాస్ వేసి క్రీడలను ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో ముదిరెడ్డి అనిల్ రెడ్డి,ఇందుర్తి వంశీ,రాకేష్,మణి,వెలుగు దేవి, సాయి,వెంకటేష్,ప్రసాద్, ఉపేందర్ తదితరు పాల్గొన్నారు.

# కొండగట్టు శ్రీ ఆంజనేయస్వామి హుండీ లెక్కింపు

ప్రజా గొంతుక /మల్యాల



మల్యాల మండలం ముత్యంపేట కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి వారి హుండీ శుక్రవారం ఆలయ కార్యనిర్వాహణ అధికారి ఆధ్వర్యములో శ్రీ లలిత సేవా ట్రస్ట్ వారిచే ( 12 ) హుండీలు లెక్కించగా 24 రోజులకు హుండీ ఆదాయం రూ 1,00,95,392.00 వచ్చినట్లు అలాగే విదేశీ 44 నోట్లు హుండీ లలో వచ్చిన మిశ్రమ బంగారం , వెండి తిరిగి బ్యాగులో కు సిలు వేసి హుండీ లో భద్రపరిచారు.హుండీ లెక్కింపు పర్యవేక్షణదికారిగా యం. రాజమొగిలి పరిశీలకుల వ్యవహరించారు. హుండీ లెక్కింపు కార్యక్రమంలో ప్రధాన అర్చకులు రామకృష్ణ, స్థానాచార్య కపిందర్ స్వామి, ఆలయ పర్యవేక్షలు డి.సునీల్ కుమార్, యన్.చంద్రశేఖర్, జి.హరిహరనాథ్, ఆలయ సిబ్బంది, ఏ ఎస్ ఐ శ్రీనివాస్, హెూంగార్డు లో సెక్యూరిటీ సిబ్బంది, మహిళ కానిస్టేబుల్ పాల్గొన్నారు.

30.05.2025 నేడు గద్వాల డిపో యందు అత్యన్నత ప్రతిబ కనపరి చినఉద్యోగులను రిజినల్ మేనేజర్ సంతోష్ కుమార్ సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డిపో మేనేజరు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి మే 20 (ప్రజా గొంతుక):



# ప్రభుత్వ పాఠశాల లకు పాఠ్య పుస్తకాల పంపిణీ...

ప్రజా గొంతుక ఓదెల ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం




ఓదెల మండల పరిధిలోని ప్రభుత్వ పాఠశాలలకు 2025-26 విద్యా సంవత్సరానికి సందింబందించిన పాఠ్య పుస్తకాల పంపిణీ నీ ప్రారంభించిన ఓదెల ఎం ఈ ఓ, వై. రమేష్, ప్రతి సంవత్సరం ప్రభుత్వం అందించే పాఠ్య పుస్తకాలు అన్ని పాఠశాలకు శుక్రవారం ఓదెల మానవ వనరుల కేంద్రం నుండి ప్రారంభించినట్లు ఓదెల ఎంఈఓ ఒక ప్రకటనలో తెలిపారు. ఇప్పటికే నోటు పుస్తకాలు సైతం అన్ని పాఠశాలలకు అందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండలంలోని జడ్పిహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఉచిత కంటి వైద్యశిబిరం ఏర్పాటు అభినందనీయం

ఎమ్మెల్సీ పింగిళి శ్రీపాల్ రెడ్డి ప్రజా గొంతుక న్యూస్,(మే30) సూర్యాపేట:




ఉద్యోగ ఉపాధ్యాయులు పెన్షనర్లకు ఉచిత కంటి వైద్య శిబిరం ఏర్పాటు అభినందనీయమని ఎమ్మెల్సీ పింగళి శ్రీపాల్ రెడ్డి అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలో పి ఆర్ టి యు టి ఎస్ సూర్యాపేట జిల్లా శాఖ ఆధ్వర్యంలో శ్రీ ఐ కేర్ హాస్పిటల్ వారి సౌజన్యంతో ఉద్యోగస్తులకు ఏర్పాటుచేసిన ఉచిత కంటి వైద్య శిబిరం కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యోగస్తులకు హెల్త్ కార్డుల ద్వారా ఉచిత కంటి వైద్యం, సర్జరీలు చేయడం జరుగుతుందన్నారు. ఇట్టి అవకాశాన్ని ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్లు వినియోగించుకోవాలని కోరారు. రాబోయే కాలంలో మరింత సౌకర్యవంతమైన క్యాష్ లెస్ హెల్త్ కార్డులు ఇప్పించేందుకు ప్రభుత్వంతో చర్చలు జరుగుతున్నాయి అన్నారు. ఉద్యోగస్తుల ఆరోగ్య భద్రతకు ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు. ఐ కేర్ హాస్పిటల్ డాక్టర్ ఊట్కూరి శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ, ఉమ్మడి నల్గొండ జిల్లాలో హెల్త్ కార్డు ద్వారా ఉద్యోగస్తులకు జర్నలిస్టులకు తమ ఆసుపత్రిలో ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించడంతోపాటు అవసరమైన వారికి సర్జరీలు కూడా చేయడం జరుగుతుందన్నారు.అన్ని పని దినాలలో తమ వైద్య సేవలు వినియోగించుకోవాలని కోరారు. పి ఆర్ టి యు టి ఎస్ సూర్యాపేట జిల్లా శాఖ అధ్యక్షులు తంగెళ్ల జితేందర్ రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆత్మకూర్ ఎస్, జాజిరెడ్డిగూడెం మండల విద్యాధికారులు ధరావత్ ధారాసింగ్, బానోత్ బాలు నాయక్, నల్గొండ జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల జాన్ రెడ్డి, సూర్యాపేట జిల్లా మాజీ అధ్యక్షులు బొల్లికొండ కోటయ్య, యాదాద్రి జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి ధర్మారపు వెంకటయ్య, జిల్లా మాజీ గౌరవ అధ్యక్షులు కందుకూరి శివశంకర్, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు గోదేశి దయాకర్, దండుదుల ఎల్లయ్య, పిన్నమరెడ్డి నరేందర్ రెడ్డి, గుండేటి లక్ష్మణరావు, గుణగంటి శ్రీనివాస్, కైరంకొండ రమేష్, ఎల్లు వెంకటరెడ్డి, గోదల చంద్రారెడ్డి, ప్రతాప్ కుమార్, కాజా ఖలీల్ అహ్మద్ ఖాన్, సత్యనారాయణ రెడ్డి, గిరి ప్రసాద్, మామిడి వెంకటయ్య, మాజీ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు మేకల రాజశేఖర్, దొంగర మహేష్, జిల్లా అసోసియేట్ అధ్యక్షులు అల్లాడి సత్యనారాయణ, సూర్యాపేట మండల పట్టణ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు వల్లెం శంకర్ ప్రసాద్, పటేల్ శ్రీమాన్ రెడ్డి, మారగాని వెంకటేశ్వర్లు, వల్లెం శేఖర్ చివేముల, ఆత్మకూర్ పెన్ పహాడ్, మోతే, నూతనకల్, మద్దిరాల, జాజిరెడ్డిగూడెం, నాగారం మండల శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు షేక్ బషీర్, పొదిల రవీందర్, తంగెళ్ల వాసుదేవ రెడ్డి, నంద్యాల చౌదరి రెడ్డి, సంద్యాల వినోద్, నల్ల శ్రీనివాస్, ఊట్కూరు వెంకటరెడ్డి, మడిపల్లి కిరణ్ కుమార్, ఉప్పు నాగయ్య, కామల్ల మురళీధర్, ఉల్లెందుల సైదులు, జలగం పురుషోత్తం, కాసం చక్రధర్ పాల్గొన్నారు.

# భద్రమ్మ సేవలు మరువలేనివి

– సిపిఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు....

ప్రజా గొంతుక న్యూస్/ బోనకల్ ప్రతినిధి మంద అశోక్





తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో భాగస్వామ్యంతో తమ్మారపు భద్రమ్మ ఉద్యమించారని సిపిఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు అన్నారు. మండల పరిధిలోని గోవిందాపురం ఎల్ గ్రామంలో సిపిఐ సీనియర్ నాయకుడు, తెలంగాణ సాయుధ పోరాట యోధుడు తమ్మారపు భద్రయ్య సతీమణి తమ్మారపు భద్రమ్మ ఏడో వర్ధంతినీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె స్తూపానికి మండల కార్యదర్శి యంగల ఆనందరావు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నైజాం నవాబు ప్రభుత్వానికి వ్యతిరేకంగా భారత కమ్యూనిస్టు పార్టీ పిలుపుతో సాయుధ పోరాట యోధులైన కుటుంబ సభ్యులకు ఎంతో సహకరించారన్నారు. కుటుంబ సభ్యులు అడుగుజాడల్లో నడుస్తూ కమ్యూనిస్టు పార్టీ అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేశారన్నారు. నెహ్రూ సైన్యాలు కమ్యూనిస్టులు నిషేధం చేయడంతో రహస్యంగా భర్తను ఉంచి ధైర్య సాహసాలతో కుటుంబాన్ని పోషించి ఉద్యమానికి మరింతగా సహకరించారన్నారు. ఈ కార్యక్రమంలో ఏ ఐ కె ఎస్ జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి జక్కుల రామారావు, కుటుంబ సభ్యులు తమ్మారపు వేంకటేశ్వర్లు, తమ్మారపు బ్రహ్మం, తమ్మారపు బిక్షాలు భార్గవ్ తదితరులు పాల్గొన్నారు.

# సిపిఐ పార్టీ బలోపేతం కోసం

## ప్రతి కార్యకర్త కృషి చేయాలి

ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్




భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ బలోపేతం కోసం గ్రామస్థాయి నుండి ప్రతి ఒక్క కార్యకర్త కృషి చేయాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు బచ్చనగోని గాలయ్య అన్నారు నేడు చౌటుప్పల్ సిపిఐ మండల కౌన్సిల్ సమావేశం స్థానిక పార్టీ కార్యాలయంలో జరిగింది ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓట్లు సీట్లతో సంబంధం లేకుండా ప్రజా సమస్యలే అజెండగా నిత్యం ప్రజల మధ్య నిలబడి పోరాడే పార్టీ సిపిఐ అని శ్రమకు తగ్గ ఫలితం దక్కాలని దున్నేవాడికే భూమి కావాలని శ్రమ దోపిడికి వ్యతిరేకంగా బడుగు బలహీన వర్గాలను ఏకం చేసి ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటానికి నాయకత్వం వహించిన పార్టీ సిపిఐ అన్నారు. అదే స్ఫూర్తితో స్థానిక సమస్యలపై సాగు త్రాగునీరు కొరకు పోరాటాలునిర్వహించడంలో సిపిఐ ముందుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి పల్లె శేఖర్ రెడ్డి, మున్సిపల్ టంగుటూరి రాము లు, నీళ్ల బిక్షపతి, రోషణగారి అంజయ్య, కాకి పాండు, కౌసల్య, దాసరి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# పోత్కపల్లి పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేసిన... డిసిపి, పి,కరుణాకర్

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం






ఓదెల మండలం పోత్కపల్లి పోలీస్ స్టేషన్ ను శుక్రవారం పెద్దపల్లి డిసిపి, పి,కరుణాకర్, ఏసిపి, జి,కృష్ణతో కలిసిఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు, పోలీస్ స్టేషన్ పరిసరాలు, వివిధ కేసులలో సిజ్ చేసిన వాహనాలను పరిశీలించారు. అనంతరం రిసెప్షన్ సిబ్బందిని అడిగి పిర్యాదుల వివరాలు అడిగి తెలుసుకొన్నారు. పోలీస్ స్టేషన్ కు వచ్చే బాధితులతో మర్యాదగా ప్రవర్తించి వారి సమస్యను తెలుసుకొని వారికీ భరోసా నమ్మకం కల్పించాలని చట్టపరిధిలో సమస్య పరిష్కరించాలని సిబ్బందికి సూచించారు. స్టేషన్ పరిధిలో విధులు నిర్వహిస్తున్న పోలీస్ అధికారులు, సిబ్బంది వివరాలను డిసిపి, ఎస్ఐ దీకొండ రమేష్ ను అడిగి తెలుసుకొవడంతో పాటు, స్టేషన్ పరిధిలో అత్యధికంగా ఎలాంటి నేరాలు నమోదవుతాయి, సమస్యత్మక గ్రామాల, సరిహద్దు ప్రాంత వివరాలు, రౌడీ షీటర్లు, ట్రబుల్ మాంగర్స్, అనుమానితులు వారి ప్రస్తుత స్థితి గతులను సంబంధిత అడిగి తెలుసుకున్నారు, స్టేషన్‌వారిగా బ్లూకోల్ట్స్ సిబ్బంది పనితీరుతో పాటు, వారు విధులు నిర్వహించే సమయాలను అడిగి తెలుసుకున్నారు. గంజాయితో పాటు ఇతర మత్తు పదార్థాలకు సంబంధించి అక్రమ రవాణా, సరఫరా, నిల్వ, సేవించే వారిపై స్టేషన్ అధికారులు ప్రత్యేక దృష్టి సారించి మత్తు పదార్థాల నియంత్రణకై నిరంతరం పనిచేయాలని నేరాల నియంత్రణకై విజుబుల్ పోలీసింగ్ అవసరమని, నిరంతం పోలీసులు పెట్రోలింగ్ నిర్వహించాలని డిసిపి అధికారులకు సూచించారు. అనంతరం డిసిపి, పోలీస్ స్టేషన్ ఆవరణలో మొక్కను నాటారు, ఈ కార్యక్రమంలో పెద్దపెల్లి ఏసిపి జి కృష్ణ, ఎస్ఐ దీకొండ రమేష్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# జూరాల కుడి కాలువ కు నీటిని విడుదల చేసిన గద్వాల ఎమ్మెల్యే.

**కృష్ణమ్మ కు ప్రత్యేక పూజలు చేసి ఎమ్మెల్యే, జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి మే 30 (ప్రజా గొంతుక):**





గద్వాల నియోజకవర్గం ధరూర్ మండల పరిధిలోని ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టు కుడికాలువ కు ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి చేతుల మీదుగా ప్రత్యేక పూజలు నిర్వహించి సాగు నీరు విడుదల చేయడం జరిగినది.ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ 18 సంవత్సరాల తర్వాత ఈ సంవత్సరం ముందస్తు వర్షాలు రావడంతో నీటిని తొందరగా విడుదల చేయడం జరుగుతుంది. ప్రతి సంవత్సరం కూడా ఏరువాక పూర్ణిమ పండుగ అప్పుడు నీటిని విడుదల చేసేవారు అప్పట్లో పెద్దలు ఏరు ముందా నీరు ముందా అని మాటను ఎక్కువగా చెప్పేవారు. కానీ ఈ సంవత్సరం అధికంగా ముందస్తుగా వర్షపాతం నమోదు కావడంతో జూరాల ప్రాజెక్ట్ కుడి కాలువ ద్వారా నీళ్లు విడుదల చేయడం వల్ల రైతుల ముఖాల్లో సంతోషం కనిపిస్తుందని పేర్కొన్నారు.రాష్ట్ర ప్రభుత్వం రైతుల ఆర్థికంగా అభివృద్ధి చెందాలని నిరంతరం కృషి చేయడం జరుగుతుంది. గద్వాల నియోజకవర్గం రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా రెండు పంటలకు సాగునీరు ను అందించడం జరిగింది. రైతులు పండించిన వరి ధాన్యమును ప్రభుత్వమే కొనుగోలు చేయడం జరిగింది వెంటనే వారి ఖాతాలో డబ్బులను కూడా జమ చేయడం జరిగింది. అదేవిధంగా మరొకసారి రైతులు పంట వేసుకోవడానికి సిద్ధమవుతూ ఆ సందర్భంలోనే ముందస్తుగానే వర్షాలు రావడంతో రైతులకు రెండు పంటలకు సరిపడే చివరి ఆయకట్టు వరకు సాగునీరును అందించడానికి విధంగా నీటిని విడుదల చేయడం జరిగింది. దీని ద్వారా రిజర్వాయర్లు కాలువలకు చెరువులకు కు నీటిని అందించడం జరుగుతుంది. ఏ ప్రభుత్వాలు వచ్చిన రైతుల సంక్షేమం కోసం కృషి చేయడం జరుగుతుంది. కావున రైతులు ఇబ్బందిలు అపోహాలు చెందవద్దండి అన్ని విధాలుగా ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం కృషి చేయడం జరుగుతుందనితెలిపారు.నారాయణపూర్ డ్యామ్ గరిష్ఠ స్థాయికి చేరుకోనుంది. దీంతో డ్యామ్ గేట్లు ఎత్తి దిగువన జూరాలకు నీటిని విడుదల చేయను న్నారుగద్వాల జిల్లా రైతాంగం కు లక్ష ఎకరాలు వరకు సాగునీరు రైతులకు పుష్కలంగా అందించడం జరుగుతుంది. రైతులు పంటను పండించుకోవడానికి నీటిని విడుదల చేయడం జరిగింది, కావున రైతులు నీటిని వృథా చేయకుండా క్రమ పద్ధతిలో వాడుకోవాలని సూచించారు. నడిగడ్డలో ప్రతి ఎకరాకు సాగునీరందిస్తామన్నారు. జూరాలకు వస్తున్న వరద నీటిని దృష్టిలో ఉంచుకుని నెట్టెంపాడు ఎత్తిపోతల ద్వారా ర్యాలంపాడు, గూడెందొడ్డి పంపు మోటార్లు ఇప్పటికే ఆన్ చేశామని, రిజర్వాయర్ల ద్వార కాలువలకు సాగు నీరు వదలడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీ చైర్మన్ బండారి భాస్కర్ జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ జంబు రామన్ గౌడు జిల్లా పార్టీ సీనియర్ గడ్డం కృష్ణారెడ్డి పటేల్ ప్రభాకర్ రెడ్డి, మాజీ సర్పంచ్ శివారెడ్డి, నాయకులు వెంకటేశ్వర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, రఘువర్ధన్ రెడ్డి, ప్రభాకర్ గౌడ్, భగీరథ వంశీ, ఈశ్వర్, పవన్ రెడ్డి, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# తహసిల్దార్ జక్కర్తి శ్రీనివాసులకు సన్మానం.

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి (పోలే మల్లయ్య మర్రిగూడ). మునుగోడు



నియోజకవర్గం,మర్రిగూడ మండల తాహసిల్దార్ గా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన జక్కర్తి శ్రీనివాసు గారిని మర్యాదపూర్వకంగా కలిసి శలువాతో సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు దాసరి వెంకన్న, పగిళ్ళ రాజశేఖర్, గుండ్ల దేవేందర్,పగిళ్ళ హరీష్, పగిళ్ళ రాహుల్ కుమార్ పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి అథ్లెటిక్ ఛాంపియన్ షిప్ కు.....

# ఆకాంక్ష విద్యార్థి ఎంపిక

(ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి) షేక్ షాకీర్: నల్గొండ జిల్లా: మే :30




మే 26 న జరిగిన ఉమ్మడి నల్లగొండ జిల్లా సబ్ జూనియర్ అథ్లెటిక్ ఛాంపియన్ షిప్ మేకల అభినవ్ స్టేడియం లో జరిగిన ఎంపికలో ఆకాంక్ష ఉన్నత పాఠశాల విద్యార్థి ఆర్ పవన్ కుమార్ ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయికి ఎంపికైనట్లు ప్రిన్సిపల్ మోదాల రవీందర్ తెలిపారు.రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థి జూన్. ఒకటి నుంచి జింఖానా గ్రౌండ్, హైదరాబాద్ లో జరిగే రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొననున్నట్లు చెప్పారు.రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థిని కరస్పాండెంట్ మేడేపల్లి మోహన్ రావు,డైరెక్టర్ ఉన్నం శ్రీనుబాబు,పీఈటి ఆవుల చంద్రశేఖర్, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు.

## గద్వాల మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీధర్‌గౌడ్‌జన్మదినశుభాకాంక్షలు

జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి మే 30 ( ప్రజా గొంతుక)

జోగులాంబ గద్వాల జిల్లా మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీధర్ గౌడ్ అన్నకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన వెంకటేష్ వారు ప్రజాసేవలో మరింత ముందుకు సాగాలని ఆయుష్ ఆరోగ్య లతో ఉండాలని మరిన్ని పదవులు చేపట్టాలని ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నారు.





# గిరిజన యువతి ప్రాణం నిలబెట్టిన భద్రాచలం ఏరియా ఆసుపత్రి సిబ్బంది

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం,చర్ల ఆసుపత్రుల వైద్య సిబ్బందిని అభినందించిన భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు, జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్,ఐటీడీఏ పీ ఓ రాహుల్ మరియు డిసిహెచ్ఎస్ డాక్టర్ రవిబాబు.రెండు నెలల పాటు భద్రాచలం ఇంటెన్సివ్ కేర్ యూనిట్లో చికిత్స అందించి పురుగుల మందును సేవించిన ఒక మహిళకు భద్రాచలం ఆసుపత్రి సిబ్బంది ప్రాణం పోశారు. వివరాల్లోకెళ్తే,చర్ల మండలం లక్ష్మీ కాలనీకి చెందిన 22 ఏళ్ల మడకం శిరీష అనే మహిళ మోనోక్రోటోఫోస్ అనే పురుగుల మందును రెండు నెలల క్రితం ఏప్రిల్ ఒకటవ తేదీన త్రాగి, కమ్యూనిటీ హెల్త్ సెంటర్ చర్లకు వెళ్లారు. అక్కడ ప్రాథమిక చికిత్స చేసి, కడుపులో ఉన్న పురుగుల మందును కొంత బయటకు తీశారు. ఆ తర్వాత మెరుగైన చికిత్స కోసం భద్రాచలం ఆసుపత్రికి తరలించారు.విషపూరితమైన మోనోక్రోటోఫోస్ పురుగుల మందు అప్పటికే ఊపిరితిత్తులపై కొంత ప్రభావం చూపించగా కోన ఊపిరి తో ఉన్న ఆమెను ఊపిరి తిత్తుల వైద్యులు డాక్టర్ జగదీష్ ఆధ్వర్యంలో వైద్య సిబ్బంది రెండు నెలల పాటు వెంటలేటర్ పై చికిత్స అందించి ఆ మహిళ ప్రాణాన్ని నిలబెట్టారు.ఆమెను డిస్చార్జ్ చేసే క్రమంలో భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు ఆసుపత్రిని సందర్శించి ఆమెకు చికిత్స చేసిన డాక్టర్ జగదీష్ మరియు ఇతర వైద్య సిబ్బందిని అభినందించారు.ఆసుపత్రిలో అందుతున్న సేవలపై సంతృప్తి వ్యక్తం చేస్తూ భద్రాచలం ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రామకృష్ణ ను అభినందించారు.రెండు నెలలు కష్టపడి వెంటిలేటర్ పై ఉన్న మహిళకు ఊపిరి పోసినందుకు భద్రాచలం వైద్య సిబ్బందిని మరియు వెంటనే స్పందించి ప్రాథమిక చికిత్స చేసినందుకు కమ్యూనిటీ హెల్త్ సెంటర్ చర్ల వైద్య సిబ్బందిని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్,ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి రాహుల్ మరియు జిల్లా ఆసుపత్రుల ప్రధాన పర్యవేక్షణ అధికారి డాక్టర్ రవిబాబు అభినందించారు. ఇదే స్ఫూర్తితో రోగుల పట్ల అంకిత భావంతో సేవలందించాలని జిల్లా కలెక్టర్ సూచించారు.ఆనందభాష్పాలతో కృతజ్ఞతలు తెలిపిన కుటుంబ సభ్యులురెండు నెలలు రేయింబవళ్లు ఎంతో ఓపికతో చికిత్స చేసి తన బిడ్డను కంటికి రెప్పలా కాపాడిన భద్రాచలం వైద్య సిబ్బందికి శిరీష తండ్రి రమేష్ ధన్యవాదాలు తెలియజేశారు."నా కూతురికి పునర్జన్మ ప్రసాదించిన భద్రాచలం,చర్ల వైద్యులకు, వైద్య సిబ్బందికి ఏమిచ్చిన రుణం తీర్చుకోలేను"అని ఆనందభాష్పాలతో తన సంతోషాన్ని వ్యక్తం చేశాడు.





## బోనకల్ కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ నూతన అధ్యక్షుడిగా తోటపల్లి స్వామి( ముసలి) ఎన్నిక

ప్రజా గొంతుక న్యూస్ /బోనకల్ ప్రతినిధి మంద అశోక్

బోనకల్ మండల కేంద్రంలో బోనకల్ గ్రామ శాఖ నూతన కార్యవర్గాన్ని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఆత్మ కమిటీ చైర్మన్ కర్నాటి రామకోటేశ్వరరావు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గాలి దుర్గారావు సమక్షంలో ఎన్నుకోవడం జరిగింది. గ్రామ శాఖ అధ్యక్షులుగా బోనకల్ గ్రామ స్థానిక ఎస్సీ కాలనీకి చెందిన తోటపల్లి స్వామి గ్రామ శాఖ అధ్యక్షులుగా స్థానిక ఎస్టి కాలనీకి చెందిన బానోతు జ్వాలా గ్రామ శాఖ కార్యదర్శిగా గుగులోతు వేణుగోపాలం ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పీసీసీ సభ్యులు పైడిపల్లి కిషోర్ మాజీ జెడ్పిటిసి మోదుగు సుధీర్ బాబు మాజీ అధ్యక్షులు మరీదు శ్రీను, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బీపీ నాయక్, బండి వెంకటేశ్వర్లు సీనియర్ నాయకులు పాసంగులపాటి కోటేశ్వరరావు ( మీసేవ) గాలి రాము యార్లగడ్డ శ్రీను అన్నపాక అరుణ్ అంతోటి అంజయ్య రాయల ప్రభావతి మంద రేఖ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



## శంషాబాద్ ఆర్.జి పోలీస్ స్టేషన్‌లో ఏసిపిని కలిసిన బీజేపీ నేత నందకిషోర్ గుప్తా

శాలువా కప్పి పుష్పగుచ్ఛం అందజేత ఎ శాంతిభద్రతల పరిరక్షణకు పోలీస్ శాఖకు పూర్తి మద్దతు శంషాబాద్, మే 29 (ప్రజా గొంతుక)

శంషాబాద్ ఆర్.జి పోలీస్ స్టేషన్‌లో కొత్తగా బాధ్యతలు స్వీకరించిన ఏసీపీని బీజేపీ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షుడు, బీఎంఎస్ రాష్ట్ర అధ్యక్షుడు నందకిషోర్ గుప్తా మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన శాలువాతో సత్కారం చేసి, పుష్పగుచ్ఛం అందజేశారు.ఈ సందర్భంగా నందకిషోర్ గుప్తా మాట్లాడుతూ "శంషాబాద్ ప్రాంతంలో శాంతి భద్రతల పరిరక్షణకు కొత్త ఏసీపీ పని తీరు ప్రజలకు ఉపయోగపడేలా ఉండాలని కోరుకుంటున్నాను. ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా పోలీస్ వ్యవస్థ పని చేయాలని మనస్ఫూర్తిగా కోరుతున్నాను," అని అన్నారు.ఈ కార్యక్రమంలో మాట్లాడిన ఏసీపీ మాట్లాడుతూ "ప్రజల భద్రత మా ప్రథమ కర్తవ్యంగా ఉంటుంది. చట్టాన్ని సమర్థవంతంగా అమలు చేస్తాము. శాంతిభద్రతల పరిరక్షణకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటాం. ప్రజల సహకారంతో న్యాయం అందించే దిశగా ముందుకు సాగుతాం," అని హామీ ఇచ్చారుఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు ఎం.డి. సైదుద్దీన్, జగదీష్, శ్రీనివాస్, గోపి తదితరులు పాల్గొన్నారు.



## నీరజ హాస్పిటల్ వారి ఉచిత మెగా మెడికల్ హెల్త్ క్యాంప్

ప్రజా గొంతుక మే 30 అశ్వరావుపేట నియోజకవర్గ ప్రతినిధి

ములకలపల్లి మండల పరిధిలోని తిమ్మంపేట పంచాయతీలో భద్రాచలం నిరాజ్ హాస్పిటల్ డాక్టర్ ఎంఎస్ జనరల్ సబ్బిత రెడ్డి,డాక్టర్ ఎంబిబిఎస్ డిసిహెచ్ శ్రీకాంత్ రెడ్డి.వారి సారథ్యంలో ఉచిత మెగా హెల్త్ క్యాంప్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది.పంచాయతీలో ప్రజల ఆరోగ్య సమస్యల కోసం హాస్పిటల్ కు వెళ్లలేక అనేక ఇబ్బందులు పడుతున్నారని,వాళ్ల సమస్యలను తీర్చడానికి,ఉచితంగా టెస్టులు,మందులు ఇవ్వడం జరిగింది.ఉచిత మెడికల్ హెల్త్ క్యాంప్ నిర్వహించిన నీరజ్ హాస్పిటల్ సిబ్బందికి అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ములకలపల్లి కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు తాండ్ర ప్రభాకర్,పాల్గొన్న గ్రామ కమిటీ అధ్యక్షులు డాక్టర్ వెంకటేశ్వర్లు ములకలపల్లి కాంగ్రెస్ పార్టీ మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్ సోయం నాగరాజు,కోండ్రం రవి,రాయల చంద్రం,రాయల నవీన్,మడకం కిరణ్,పుప్పాల సునీల్,కటికనేనా ఆదిత్య,తదితరులు పాల్గొన్నారు.

## విత్తన షాపులను తనిఖీ చేసిన టాస్క్‌ఫోర్స్ పోలీసులు

ప్రజా గొంతుక నెక్కొండ ప్రతినిధి



వరంగల్ జిల్లా నెక్కొండ మండలం వ్యవసాయ శాఖ జిల్లా విత్తన టాస్క్‌ఫోర్స్ బృందం ఏ డి ఏ కే దామోదర్ రెడ్డి, మరియు పోలీసు శాఖ నర్సంపేట ఏ సి పి రవీందర్ రెడ్డి ,నెక్కొండ సి ఐ శ్రీనివాస్, ఆధ్వర్యంలో షాపులను తనిఖీ చేశారు విత్తన బిల్ బుక్స్, రైతు వారి విత్తన రిజిస్టర్ స్టాక్ రిజిస్టర్ విత్తన నిల్వల ను పరిశీలించి రైతులకు అమ్మకాలు చేయు విత్తనాలకు సంబంధించి న అన్ని డాక్యుమెంట్లు ను సమగ్రం గా నిర్వహించాలని విత్తన డీలర్లు కు తెలిపారు విత్తనాలు అమ్మే ప్రతి డీలర్ పూర్తి బాధ్యత వారిదేన ని రైతులకు తప్పుడు విత్తనాలు పంపిణీ చేసి రైతు నష్టపోతే పూర్తి బాధ్యత డీలర్లే వహించాలని అలాంటి వారిపై చట్టపరంగా కేసులు పెట్టి రైతులకు న్యాయం జరిగే విధంగా చూస్తామని తెలిపారు రైతులు విత్తన బిల్లులు ను పంట పూర్తి అయ్యే వరకు భద్రపరచుకోవాలని తెలిపారుఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారులు, సిహెచ్ గోపాల్ రెడ్డి, మరియు ఎం,నాగరాజు పాల్గోన్నారు

## వధూవరులను ఆశీర్వదించిన చండూరు మార్కెట్ కమిటీ చైర్మన్ దోటి నారాయణ.

(ప్రజా గొంతుక ప్రతినిధి మర్రిగూడ).

మునుగోడు నియోజకవర్గం చండూరు మండలంఉడతల పల్లి ఉమ్మడి గ్రామపంచాయతీ మాజీ సర్పంచ్ మేకల యాదయ్య చిన్న కుమారుడి వివాహానికి హాజరై నూతన వధూవరును ఆశీర్వదించి అక్షతలు వేసి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో,చండూరు మార్కెట్ కమిటీ చైర్మన్ దోటి నారాయణ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కొరిమి ఓంకారము చండూర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్, పోలె వెంక రెడ్డి , డైరెక్టర్ భూతరాజు ఆంజనేయులు, కాంగ్రెస్ పార్టీ మాజీ మండల పార్టీ అధ్యక్షులు సుజావుద్దీన్ , మాజీ సర్పంచ్ మేకల వెంకన్న కడారి లక్ష్మణ్, ఇరిగి రాజు, మరియు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బుషిపాక శంకర్ తదితరులు పాల్గొన్నారు.



## వివాహా వేడుకల్లో పాల్గొన్న పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి

ప్రజా గొంతుక పరిగి డివిజన్ ప్రతినిధి (విజయ్ కుమార్)

పరిగి నియోజకవర్గ,పరిగి పట్టణంలోని కిట్టు గారి వివాహా వేడుకల్లో పాల్గొని నూతన వధువవరులను ఆశీర్వదించిన పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి ఈ కార్యక్రమంలో పరిగి మాజీ మున్సిపల్ చైర్మన్ అశోక్ కుమార్ దోమ మాజీ జడ్పీటీసీ నాగి రెడ్డి పరిగి మండల అధ్యక్షులు ఆంజనేయులు బి ఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ప్రవీణ్ రెడ్డి,హరి, ఆసిఫ్ నరేష్ సాయి పృథ్వీ, శ్రీకాంత్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారులి





ప్రజా గొంతుక
శనివారం31 మే 2025



# యువత స్వయంకృషితో ఎదగాలి

## మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎల్పటి అశోక్ కుమార్

ప్రజాగొంతుక,చౌడాపూర్:యువత స్వయంకృషితో ఎదగాలనీ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎల్పటి అశోక్ కుమార్ అన్నారు.శుక్రవారం మండల కేంద్రంలోని జాఫర్ పల్లి శ్రీను నూతన రక్త పరీక్షల కేంద్రాన్ని మండల నాయకులతో కలిసి ప్రారంభించిన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎల్పటి అశోక్ కుమార్.ఈ సందర్భంగా అశోక్ కుమార్ మాట్లాడుతూ జీవితంలో ఆర్థికంగా నిలదొక్కుకోవాలంటే ప్రతి ఒక్కరు ఎదో ఒక పని చేయాలన్నారు.ఉద్యోగం రాలేదని,ఏ పని చేయలేనంటూ ఖాళీగా కూర్చోకుండా స్వయం శక్తితో ఎదగాలని సూచించారు.తాను ఉపాధి పొందడమే కాకుండా మరి కొందరికి ఉపాధి చూపించే విధంగా యువత ఎదగాలని అన్నారు.మండల కేంద్రం అభివృద్ధి చెందాలంటే చౌడాపూర్ మండల ప్రజలందరికీ అన్ని సౌకర్యాలు కల్పించే విధంగా యువత ముందుకు రావాలని కోరడం జరిగింది.ఈ కార్యక్రమంలో పిసిసి మెంబర్ లాల్ కృష్ణ,పిఎస్ఎస్ వైస్ చైర్మన్ నాగరాజ్ యాదవ్,వర్కింగ్ ప్రెసిడెంట్ ఎండి సలీం,చిట్యాల మాజీ సర్పంచ్ రాజ్ పుల్ల రెడ్డి,యాదయ్య, బుచ్చయ్య,యువ నాయకుడు మణికంఠ,విఠలాపూర్ కాజా,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# భాజపా ఆధ్వర్యంలో

## ప్రభుత్వదవాఖాన సమస్యలపై వినతిపత్రం

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :- అచ్చంపేటలో ఉన్న 100 పడకల ప్రభుత్వ దవాఖానలో నెలకొన్న సమస్యలు తక్షణమే పరిష్కరించాలంటూ భారతీయ జనతా పార్టీ (బీజేపీ) అచ్చంపేట నగరశాఖ ఆధ్వర్యంలో వినతిపత్రం సమర్పించారు. అచ్చంపేట నగరశాఖ అధ్యక్షుడు గండు శ్రీనివాస్ గౌడ్ నేతృత్వంలో బీజేపీ నాయకులు దవాఖానను సందర్శించి, ఆర్ఎంఓ డాక్టర్ ప్రదీప్ కుమార్‌కు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు మండికారి బాలాజీ మాట్లాడుతూ, అచ్చంపేట దవాఖాన పేరు మీదే 100 పడకలుగా ఉంది కానీ, సరైన సౌకర్యాలు లేవని అన్నారు. గర్భవతులు, పేదవర్గాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ముఖ్యంగా గర్భవతులకు అవసరమైన శస్త్రచికిత్సలు వారానికి ఒక్కసారి మాత్రమే జరుగుతున్నాయని మండికారి బాలాజీ ఆరోపించారు. ఎప్పుడు ఎవరికీ అత్యవసర పరిస్థితులు వస్తాయో ఎవరికీ తెలియదు కాబట్టి, ఎప్పుడైనా అవసరమైన వారికి శస్త్రచికిత్సలు చేయడానికి తగిన ఏర్పాట్లు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే, దవాఖానలో కేవలం 6 మంది రెగ్యులర్ వైద్యులు మాత్రమే పనిచేస్తున్నారని, మిగిలిన వారు డిప్యుటేషన్‌లో ఉన్నారని, ఇది సాధారణ ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తోందని మండికారి బాలాజీ అన్నారు. దవాఖానలో గర్భవతులకు అవసరమైన స్కానింగ్ సదుపాయం కూడా ఇప్పటి వరకు అందుబాటులో లేకపోవడం గమనార్హమని పేర్కొన్నారు. వెంటనే స్కానింగ్ సదుపాయం ఏర్పాటు చేయాలని, అలాగే అవసరమైన రెగ్యులర్ వైద్యులను నియమించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా కౌన్సిల్ సభ్యులు బండారు రామచంద్రయ్య, పట్టణ ప్రధాన కార్యదర్శి రంగినేని రవీందర్, ఓబీసీ జిల్లా కార్యదర్శి గోలి రేణయ్య, బీజేవైఎం పట్టణ అధ్యక్షుడు సీతరాల శివచంద్ర, బీజేవైఎం నాయకులు సభావత్ చందూలాల్, ఓబీసీ పట్టణ అధ్యక్షుడు బయ్యారాజు, అంతటి వెంకటేష్, రాజు ముదిరాజ్, అమర్ తదితరులు పాల్గొన్నారు.




# పాడి రైతులకు నష్టపరిహారంగా చెక్కులను అందించిన ఎమ్మెల్యే

## పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి. రామ్మోహన్ రెడ్డి

ప్రజా గొంతుక, పరిగి డివిజన్ ప్రతినిధి (విజయ్ కుమార్)

పరిగి నియోజకవర్గ,గండీడ్ మహమ్మదాబాద్ మండలాలకు చెందిన ప్రమాదవశాత్తు విద్యుత్ఘాతంతో ఇటీవల మృతి చెందిన 7 గేదెలకు విద్యుత్ శాఖ ద్వారా ఒక్కో గెదేకు నలభై వేల రూపాయల చొప్పున మొత్తం 2,80,000 రూపాయల విలువ గల చెక్కులను ఆయా లబ్ధిదారులకు అందించిన,పరిగి ఎమ్మెల్యే డి.సి.సి అధ్యక్షులు డాక్టర్ టి రామ్మోహన్ రెడ్డి, వారితోపాటు ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ మహబూబ్ నగర్ సూపరింటెండెంట్ ఇంజనీర్ రమేష్,డి,ఈ టెక్నీకల్ నవీన్ కుమార్, డి.ఈ, ఆపరేషన్స్ లక్ష్మణ్ నాయక్, ఏ,డి,ఈ మద్దిలేటి రెండు మండలాల మండల పార్టీ అధ్యక్షులు, నాయకులు పాల్గొన్నారు.



# నూతన వధూవరులను

## ఆశీర్వదించిన మారుతి కిరణ్ బూనేటి

ప్రజా గొంతుక, పరిగి డివిజన్ ప్రతినిధి (విజయ్ కుమార్)

పరిగి నియోజకవర్గ,దోమ మండల పరిధిలోని కిష్టాపూర్ గ్రామానికి చెందిన బిజెపి కార్యకర్త వంశి ముదిరాజ్ గారి, వివాహ వేడుకలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన బీజేపీ రాష్ట్ర కిసాన్ మోర్చా ఉపాధ్యక్షులు, పరిగి అసెంబ్లీ ఇంచార్జ్, మారుతీ కిరణ్ బూనేటివారితో పాటు ఈ కార్యక్రమంలో దోమ మండల అధ్యక్షులు మల్లేష్, జిల్లా కార్యవర్గ సభ్యులు జాజుల అనిల్,బిజెపి సీనియర్ నాయకులు వార్ల ఆంజనేయులు, రాఘవేందర్ రెడ్డి, బిజెపి యువ నాయకులు జై శ్రీరామ్, శ్రీధర్ గౌడ్, శివ గౌడ్, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.



# ఇందిరమ్మ ఇండ్లు మంజూరైన లబ్ధిదారులు నిర్మించుకోవాలి. జిల్లా. కలెక్టర్ ఆశీష్ సంఘ్వాన్

ప్రజాగొంతుక కామారెడ్డి ప్రతినిధి. కరుణాకర్.

లబ్ధిదారులకు మంజూరైన ఇందిరమ్మ ఇండ్లను త్వరగా నిర్మించుకోవాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. శుక్రవారం లింగంపేట్ మండల కేంద్రంలో ఫార్మీన్ బేగం ఇంటి నిర్మాణానికి ముగ్గుపోసి మార్క్ అవుట్ ఇచ్చి కొబ్బరికాయ కొట్టారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, లబ్ధిదారులకు మంజూరైన ఇండ్ల నిర్మాణాలు త్వరగా నిర్మించుకోవాలని, ఇంటి నిర్మాణానికి అవసరమైన ఇసుక ఉచితంగా సరఫరా చేయడం జరుగుతుందని, కానీ రవాణా, లేబర్ ఖర్చులు లబ్ధిదారులు చెల్లించవలసి ఉంటుందని తెలిపారు. బేస్మెంట్ వరకు నిర్మించుకున్న వారికిన్లక్ రూపాయలు లబ్ధిదారుల బ్యాంకు ఖాతాలో జమ చేయడం జరుగుతుందని, దశల వారీగా నిర్మాణాలను బట్టి , పూర్తయిన ఇండ్లకు మొత్తం 5 లక్షల రూపాయలు చెల్లించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి సురేందర్, గృహ నిర్మాణ శాఖ ప్రాజెక్ట్ అధికారి విజయ్ పాల్ రెడ్డి, జిల్లా పంచాయతీ అధికారి మురళీ, ఎంపీడీఓ నరేష్, తదితరులు పాల్గొన్నారు. అనంతరం గ్రామంలో నిర్వహిస్తున్న శానిటేషన్ కార్యక్రమాన్ని కలెక్టర్ పరిశీలించారు. వర్షకాలం ప్రారంభానికి ముందే మురికిం కాలువల లోని చెత్తను తొలగించాలని, వర్షం నీటికి అడ్డుగా ఉండకుండా సరిచేయాలని తెలిపారు. ప్రతీ శుక్రవారం డ్రై డే ఫ్రై డే కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి మురళీ, ఎంపీడీఓ నరేష్, పంచాయతీ కార్యదర్శి, తదితరులు ఉన్నారు.



# ప్రజా గొంతుక దినపత్రిక ఎఫెక్ట్ స్పందించిన అధికారులు..

తిరుమలాయపాలెం ప్రజా గొంతుక న్యూస్.


ప్రజా గొంతుక

గ్రామాల్లో విద్యుత్ దీపాలు లేక అవస్థలు.

మండలంలో చినుకు పడితే విద్యుత్ కోతలే. పట్టించుకునే వారు లేక ఆందోళనలో ప్రజలు

తిరుమలయపాలెం ప్రజా గొంతుక న్యూస్.

ఖమ్మం జిల్లా తిరుమలాయపాలెం మండలం పలు గ్రామాల్లో వీధి దీపాలు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రాత్రి సమయంలో ఇళ్లలో నుంచి బయటకు రావాలంటేనే కష్టంగా ఉందని ఆయా గ్రామాల ప్రజలు వాపోతున్నారు.. ప్రధానంగా మండల పరిధిలోని. హస్నాబాద్ గ్రామంలో. గత ప్రభుత్వం కట్టించినటువంటి డబల్ బెడ్ రూమ్ ఇండ్లలో వీధి దీపాలు లేక అక్కడి ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు రాత్రి సమయంలో ఇళ్లలో నుంచి బయటకు రావాలంటే తీవ్ర భయాందోళ చెందుతున్నట్లు. చెప్పుకొస్తున్నారు రాష్ట్ర వ్యాప్తంగా ప్రస్తుతం వర్షాలు అధికంగా కురుస్తుండంతో పాటు, పగలు ఎండ వేడిమి కూడా అధికంగా ఉండడంతో విషపురుగులు ఎక్కువ గా గ్రామాల్లోకి వస్తున్నట్లు చెబుతున్నారు. మండలంలో చినుకు పడితే విద్యుత్ కోతలే. మండల వ్యాప్తంగా పలు గ్రామాలలో. ముత్యమంత చినుకుబడితే చాలు గంటలకొద్దీ రాత్రి సమయంలో విద్యుత కోతలు కూడా అధికంగా ఉన్నాయని చెబుతున్నారు. దీంతో వృద్ధులు చిన్నపిల్లలు బాలింతలు రాత్రి సమయంలో ఇంట్లో ఒక్క పూతకి తీవ్ర అస్వస్థతకు గురైనట్లు తెలుస్తుంది ఏమి చేయాలో ఎవరికి చెప్పుకోవాలో దిక్కుతోచడం లేదని ప్రజలు వాపోతున్నారు. ఇప్పటికైనా అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి గ్రామాల్లో వీధిదీపాలు, ఏర్పాటు చేయాలని కోరుతున్నారు, రాత్రి సమయంలో విద్యుత్ అంతరాయం జరగకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని ప్రజలు వేడుకుంటున్నారు,

ఖమ్మం జిల్లా తిరుమలాయపాలెం మండల పరిధిలో వివిధ గ్రామాల లో. గత కొద్దిరోజులుగా వీధి దీపాలు వెలగడం లేదని ప్రజా గొంతుక దినపత్రికలో ప్రచురించిన కథనానికి. విద్యుత్ శాఖ అధికారులు స్పందించారు.. మండలంలోని హస్నాబాద్ గ్రామంలో ఉన్న డబల్ బెడ్ రూమ్ ఇళ్లకు కాలనీ లో గత కొద్ది రోజులుగా వీధి దీపాలు వెలగక పోవడంతో. అక్కడి ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని. తక్షణమే వీధి దీపాలు ఏర్పాటు చేయాలని. గురువారం ప్రజా గొంతుక దినపత్రిక లో ప్రచూరించిన. కథనానికి విద్యుత్ శాఖ అధికారులు స్పందించి మరుసటిరోజే. (శుక్రవారం). వీధి దీపాలు ఏర్పాటు చేయడం జరిగింది.. ప్రజా గొంతుక దిన పత్రికకు ఆ గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.

# చికిత్స పొందుతూ వ్యక్తి మృతి...

ప్రజాగొంతుక(పాపన్నపేట మే30)

రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి చికిత్స పొందుతూ ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన మండలం కేంద్రం పాపన్నపేటలో చోటుచేసుకుంది.ఎస్ఐ శ్రీనివాస్ గౌడ్ కథనం ప్రకారం... ఉత్తరప్రదేశ్ రాష్ట్రంకు చెందిన విష్ణుప్రసాద్ (28) ఉపాధి నిమిత్తం స్థానికంగా ఉంటూ ఎలక్ట్రీషియన్ గా పని చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. గురువారం రాత్రి సమయంలో సరుకులు తెచ్చుకోవడానికి వెళ్లి తిరిగి వస్తు రోడ్డు దాటే క్రమంలో మెదక్ వైపు నుండి వస్తున్న ఓ కారు వేరే వాహనాన్ని ఓవర్ టేక్ చేయబోయి అతన్ని ఢీ కొట్టింది.దీంతో తీవ్ర గాయాలు కాగా స్థానికులు గమనించి చికిత్స నిమిత్తం మెదక్ జిల్లా ఆస్పత్రికి తరలించారు.శుక్రవారం అక్కడి నుండి మెరుగైన చికిత్స కోసం గాంధీ ఆస్పత్రికి తరలించగా మార్గమధ్యలో మృతి చెందాడు.కుటుంబీకుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

# సాహితీ వేత్త పెద్దిరెడ్డి గణేష్ కు ఎన్టీఆర్ స్మారక అవార్డ్

ప్రజా గొంతుక న్యూస్,(మే30) సూర్యాపేట:




విజయవాడ కు చెందిన ప్రముఖ ఎక్స్ రే సాంస్కృతిక సంస్థ ప్రతి ఏటా స్వర్గీయ ఎన్టీఆర్ జయంతి పురస్కరించుకుని స్మారక అవార్డు లను ఇస్తుంది.ఈ సంవత్సరం రెండు తెలుగు రాష్ట్రాలలోని వివిధ రంగాలలో ప్రముఖులైన వారిని ఈ అవార్డుకు ఎంపిక చేసింది.మనం వికాస వేదిక స్థాపించి,గత మూడు దశాబ్దాలుగా రాష్ట్ర వ్యాప్తంగా ఎన్నో సాహితీ ,సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించిన సూర్యాపేట కు చెందిన పెద్దిరెడ్డి గణేష్ ను ఈ అవార్డ్ వరించింది..నేడు 31 శనివారం సాయంత్రం విజయవాడ సిద్దార్థ కళాశాల ఆడిటోరియం లో ఈ అవార్డ్ ప్రధానం జరగనున్నది. ఇదే వేదిక పై ప్రముఖ నటులునట కిరీటి రాజేంద్ర ప్రసాద్ కుఎన్టీఆర్ విశిష్ట పురస్కారాన్ని ఇవ్వనున్నారు.పెద్దిరెడ్డి గణేష్ కు ఈ అవార్డ్ రావటం తో జిల్లా వ్యాప్తం గా ఉన్న సాహితీ ప్రియులు సంతోషం వ్యక్త పరిచి శుభా కాంక్షలు తెలిపారు.

# కాలం చెల్లిన విత్తనాలు విక్రయించరాదు ఏవో

ప్రజాగొంతుక (పాపన్నపేట మే 30)





ఎరువుల మరియు విత్తన దుకాణాలు తనిఖీ పాపన్నపేట మండలం లో మండల వ్యవసాయ అధికారి పి.నాగ మాధురి మరియు సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ శ్రీనివాస్ గారు, ఏ ఈ ఓ జనార్ధన్ తనిఖీ నిర్వహించడం జరిగింది.కాలం చెల్లిన విత్తనాలు, లూజ్ విత్తనాలు అమ్మకం చేయరాదు. బిల్లు తప్పనిసరిగా రైతుకి అందించాలి.బిల్లు లేకుండా విత్తనం అమ్మరాదు.డీలర్స్, వ్యవసాయ శాఖ మరియు పోలీస్ శాఖ పాల్గొన్నారు.

# ఇల్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లు

మహమ్మదాబాద్ మే 30 ప్రజా గొంతుక న్యూస్

మహబూబ్ నగర్ జిల్లా మహమ్మదాబాద్ మండలం ఇల్లు లేని నిరుపేదలకు కాంగ్రెస్ ప్రభుత్వంఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయడం జరుగుతుందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కేఎం నారాయణ తెలిపారు. శుక్రవారం మండలంలోని నంచర్ల, దేశాయిపల్లి, చౌదర్ పల్లి, పెద్ద తాండా, సంగయపల్లి గ్రామాలలో ఇందిరమ్మ ఇళ్ళకి ముగ్గు వేసి ఇంటి నిర్మాణానికి భూమి పూజ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇల్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇడ్లను అందజేస్తుందని కాంగ్రెస్ అంటేనే పేదల ప్రభుత్వమని గతంలో కాంగ్రెస్ ఉన్నప్పుడు ఇందిరమ్మ ఇల్లు ఎందరో పేదలకు నిర్మించి ఇచ్చామని తెలిపారు. కార్యక్రమంలో. హౌసింగ్ ఏ ఈ, గ్రామ పంచాయతీ కార్యదర్శులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, యూత్ అధ్యక్షులు మరియు గ్రామ పెద్దలు పాల్గొనడం జరిగింది.



# కళ ఒక ఔషధం !

హెచ్.ఎం.ఎ.టి. లో శ్రీ న్యాపతి శ్రీనివాస్ రావు స్మారక ప్రసంగంలో వర్క్ షాప్

ప్రజాగొంతుక (హైదరాబాద్ ప్రతి నిధి)




హోమియోపతిక్ మెడికల్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ ( హెచ్.ఎం. ఎ.టి ) ,హిమాయత్ నగర్ , హైదరాబాద్ మరియు స్వాస్థ్యకళా నికేతన్ (ఆంత్రోపోసోఫిక్ మెడిసిన్స్వాస్థ్యనికేతన్ ఇంటిగ్రేటెడ్ హెల్త్కేర్ అండ్ రీసెర్చ్ ఫౌండేషన్ యూనిట్ ) బెంగళూరు సౌజన్యంతో ' కళ ఒక ఔషధం' చికిత్సా విధానం పై శ్రీ న్యాపతి వెంకట శ్రీనివాస్ రావు స్మారక ప్రసంగం పురస్కరించుకొనిఒక్క రోజు వర్క్ షాప్ ని స్థానిక జూపల్లి బాలమ్మ ఆడిటోరియం లో నిర్వహించారు. బెంగుళూరు కు చెందిన ప్రముఖ ఆర్ట్ మరియు కాంప్లిమెంటరీ ఇంటిగ్రేటెడ్ థెరపిస్ట్ డా.వాహిదా మూర్తి , శ్రీమతి శిల్పిక తురాకియా హైదరాబాద్ తో కలిసి ఆర్ట్ తో చికిత్స పై వర్క్ షాపు ని నిర్వహించారు కళ ఒక ఔషధం ఎందుకు ? కళ చికిత్సలో అంతర్భాగం, కళ శారీరక మరియు మానసిక రోగనిరోధక శక్తిని ఎలా పెంచుతుంది ? కళలో లోతైన వైద్య శక్తులు దాగి ఉన్నాయని ఎన్నో ఆసక్తికరమైన అంశాలను వివరించారు.అసోసియేషన్ అధ్యక్షులు డా. కె.గోపాలకృష్ణ స్వాగతోపన్యాసం చేస్తూ , రామకృష్ణ ఫార్మాస్యూటికల్ అధినేత , గొప్ప హోమియోపతి అభిమాని , దివంగత శ్రీ న్యాపతి వెంకట శ్రీనివాస్ రావు పేర నిర్వహించే స్మారక ఉపన్యాసం లో ' ఆర్ట్ ఈజ్ మెడిసిన్ ' అనే అంశం పై వైవిధ్యమైన వర్క్ షాప్ ని నిర్వహించడం విశేషమని తెలిపారు. ఎన్.వి. శ్రీనివాస్ రావు ఆంధ్రప్రదేశ్ లో హోమియోపతి వైద్యాన్ని పరిచయం చేసి అభివృద్ధి చేసిన మార్గదర్శకుల్లో ప్రముఖుడని ప్రశంసించారు. అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి డా. జి.దుర్గాప్రసాద్ రావు మాట్లాడుతూ దశాబ్దాల కాలంగా నిరంతరం తాము నిర్వహించే వివిధ కార్యక్రమాలకు సహకరిస్తున్నవారందరికి ధన్యవాదములు తెలిపారు. ఈ వర్క్ షాప్ లో జె ఎస్. పి. ఎస్,ప్రభుత్వ హోమియో వైద్య కళాశాల మరియు హంస హోమియోపతి కళాశాలల పోస్ట్ గ్రాడ్యుయేట్లు , ఫ్యాకల్టీ ప్రొఫెసర్ డా. ఎ.వి.రాజేశ్వర్ రావు , ప్రొఫెసర్ డా.లగ్నజిత రావి పాల్గొన్నారు. ముగింపు కార్యక్రమానికి ప్రత్యేక అతిథి హోమియో అదనపు సంచాలకులు , జి ఎస్.పి.ఎస్. ప్రభుత్వ హోమియో వైద్య కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ డా.ఎన్.లింగరాజు హాజరయ్యి నిర్వాహకులను అభినందించారు. ఈ కార్యక్రమానికి స్పాన్సర్ శ్రీమతి సుధ ఎన్ శ్రీనివాస్ రావు , అసోసియేషన్ టెక్నికల్ అడ్వైసర్ డా.సి.వి.స్వామి , ఐ.సి.ఆర్.హెచ్ క్లినికల్ డైరెక్టర్ డా.వేణు గోపాల్ గౌరి , ఉపాధ్యక్షురాలు డా.రాజేశ్రీ పై.షా , ఆర్గనైజింగ్ కార్యదర్శి డా.గౌతమ్ రాళ్ళబండి , సహాయ కార్యదర్శి ,డా. ఆర్.శృతి , మెంబర్ డా.పి.శ్రీనివాస్ , క్రేనియో సాక్రల్ థెరపిస్ట్ శ్రీ కేతన్ , సీనియర్ హోమియో ప్రాక్టీషనర్లు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

# పేదింటి ఆడపిల్లకు చేరిన పుస్తే మట్టెలు. డాక్టర్. బాలు. తోట కరుణాకర్ కృషి పలించింది

ఆయచితం లలిత బాలు చంద్రం పుణ్య దంపతులకు కృతజ్ఞతలు పేదింటి ఆడపిల్ల వివాహానికి పూస్తే,మట్టెలు అందజేత..
108 మంది కి పుస్తే,మట్టెలు అందజేస్తామన్న అయిత బాలచంద్రం లలిత దంపతులు..



కామారెడ్డి జిల్లా కేంద్రానికి చెందిన అయిత బాలచంద్రం లలిత దంపతులు మద్దికుంట గ్రామానికి చెందిన తోట బిక్షపతి చిన్న లక్ష్మి ల కుమార్తె అంజలి వివాహానికి పుస్తె మట్టే లను శ్రీ పరంజ్యోతి అమ్మ భగవాన్ ఆలయంలో అందజేయడం జరిగిందని ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్,రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు తెలియజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ బాలు మాట్లాడుతూ నేటి సమాజంలో కోట్ల రూపాయల డబ్బు ఉన్న పేదవారికి సహాయం చేయాలనే ఆలోచన కొద్దిమందిలో మాత్రమే ఉంటుందని అలాంటి వారిలో అయిత బాలచంద్రం లలిత దంపతులు ఒకరని అన్నారు,108 మంది ఆడపిల్లల పెళ్లిళ్లకు పుస్తే,మట్టలు ఇవ్వడానికి ముందుకు రావడం వారికి ఉన్న సామాజిక సేవ కునిదర్శనమని వారికి ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ ఐవిఎఫ్ తరఫున కృతజ్ఞతలు తెలియజేశారు. ఇప్పటివరకు 30 మందికి పుస్తె మట్టలను అందజేయడం జరిగిందని అన్నారు. ఈ పెళ్ళిలో. గోజారి గోపాల్ రెడ్డి కరుణాకర్ లు పాల్గొనడం జరిగింది.

# ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కు అందజేసిన ఎమ్మెల్యే



శేరిలింగంపల్లి ప్రతినిది, మే 30 (ప్రజాగొంతుక) : పేద ప్రజలకు రాష్ట్ర ప్రభుత్వం అండగా నిలుస్తుందని పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే అరికపూడి గాంధీ అన్నారు. శేరిలింగంపల్లి డివిజన్ గోపి నగర్ కాలనీ చెందిన పుట్ట శంకుతల కు ఎమ్మెల్యే గాంధీ వివేకానంద నగర్ లోని తన కార్యాలయంలో సిఎంఆర్ఎఫ్ ద్వారా మంజూరైన ఎల్ఓసి,సిఎంఆర్ఎఫ్ సంబదించిన రూ. 2,50,000/- వేలు విలువ గల చెక్కును కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే గాంధీ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయనిధి నిరంతరం సేవలను అందిస్తూ ఆపదలో ఉన్న వారికి ఆపన్న హస్తంలా ఆదుకుంటున్నదని, నిరుపేదలకు అండగా ఉంటూ కార్పొరేట్ వైద్యం కోసం చెక్కులను మంజూరు చేసి వారికి భరోసా కల్పిస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు సాంబయ్య, రాజు నాయక్, వేణు గోపాల్ రెడ్డి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

# అతి తక్కువ ఖర్చుతో కార్పొరేట్ స్థాయి వైద్యం

సమస్య ఏదైనా సరైన వైద్యం అందించడమే డాక్టర్ సురంజన్ లక్ష్యం.. తక్కువ ఖర్చుతో మెరుగైన వైద్య సేవలు..
వైద్య వృత్తిలో ప్రజలకు ఎంతో మేలు చేస్తున్న దంపతులు.. ప్రజా గొంతుక న్యూస్ జమ్మికుంట ప్రతినిధి రాజు యాదవ్



జమ్మికుంట పట్టణంలోని నూతన హాస్పిటల్ శ్రీ లక్ష్మీ నరసింహ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ త్వరలో ప్రారంభం కానుంది.. ప్రజలకు అతి తక్కువ ఖర్చుతో కార్పొరేట్ స్థాయి వైద్యాన్ని అందిస్తున్న డాక్టర్ కె లావణ్య, డాక్టర్ కె సూరంజాన్, లా సేవలు గర్వించదగ్గ విషయమని జమ్మికుంట పట్టణ ప్రజలు తెలిపారు. ప్రజలకి కార్పొరేట్ స్థాయి వైద్య సేవలను అతి తక్కువ ధరకే అందిస్తూ జమ్మికుంట మండలమే కాకుండా చుట్టుపక్క మండలాలు నుండి నిత్యం ఎంతో మంది రోగులు ఈ హాస్పిటల్ కి వచ్చి వైద్యం చేయించుకోవడం జరుగుతుందని అలాంటి హాస్పిటల్ లో కష్టతరమైన వైద్యాన్ని కూడా ఈ డాక్టర్ దంపతులు రోగిని చిరునవ్వుతో వైద్య సేవలు అందిస్తూ వారి జబ్బును నయం చేసే గుణం వారి చేతికి ఉందని స్థానిక ప్రజలు నమ్ముతారు. జమ్మికుంట పట్టణంలో ఉండి అర్ధరాత్రి అయినా సరే తలుపు తడితే స్పందించి వైద్యం అందించే ఇలాంటి దంపతులు ఇక్కడ ఉండడం పట్టణ ప్రజలు చేసుకున్న అదృష్టమని ప్రజలు అంటున్నారు. అతి త్వరలో నిజమైన పేదవారికి ఇంకా ఎన్నో వైద్య సేవలు అందించడానికి శ్రీ లక్ష్మీనరసింహ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ త్వరలో ప్రారంభం కానుంది. హాస్పిటల్ కి వచ్చే ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

# జోనల్ కమీషనర్ ని కలిసిన ఎమ్మెల్యే గాంధీ



శేరిలింగంపల్లి ప్రతినిధి, మే 30(ప్రజాగొంతుక) : శేరిలింగంపల్లి జోన్ జోనల్ కమిషనర్ గా నియమితులైన శుభసందర్భంగా హేమంత్ బోర?డే శేరిలింగంపల్లి జోనల్ కార్యాలయంలో కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ , సీనియర్ నాయకులు రఘునాథ్ రెడ్డి ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్ లతో పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే గాంధీ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ ఆయన మాట్లాడుతూ శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలో నెలకొన్న పలు సమస్యలు చేపట్టవలసిన పలు అభివృద్ధి పనుల పై జోనల్ కమిషనర్ గారి తో చర్చించడం జరిగింది. పెండింగ్ లో ఉన్న పనులు త్వరితగతిన పూర్తయ్యేలా అధికారులకు ఆదేశాలు ఇవ్వాలని, అసంపూర్తిగా మిగిలిపోయిన పనులు త్వరితగతిన పూర్తయ్యేలా చూడలని, అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయాలని, పనులలో వేగం పెంచాలని సకాలంలో నిధులు మంజూరు అయ్యేలా చూడలని, అభివృద్ధి పనులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా చూడలని, వర్షాకాలంను దృష్టిలో పెట్టుకొని ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా అన్ని రకాల చర్యలు తీసుకోవాలని, వర్షాకాలంలో గల ఎదురయ్యే సమస్యల పట్ల పూర్తి స్థాయిలో సన్నద్ధం అయ్యేలా అధికారులకు అదేశాలు ఇవ్వాలని, మాన్ సున్ సిబ్బందిని అప్రమత్తంగా ఉండేలా చూడలని, అన్ని రకాల మౌలిక వసతుల కల్పనకు కృషి చేయాలని, రోడ్ల మరమ్మత్తులు చేపట్టాలని %ూాజ% చైర్మన్ గాంధీ గారు జోనల్ కమిషనర్ శ్రీ హేమంత్ బోర?డే %ఞూా% గారి దృష్టికి తీసుకువెళ్లడం జరిగినది. అదేవిధంగా చెరువుల సుందరికరణ, పార్క్ లు అభివృద్ధి చేపట్టాలని, రోడ్ల మరమ్మతులు చేపట్టాలని, అభివృద్ధి విషయంలో ఎక్కడ రాజి పడకూడదు అని, అధికారులతో చర్చించి తక్షణమే చర్యలు తీసుకోవాలని, ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా మౌలిక వసతులు ఏర్పాటు కు కృషి చేయాలని చైర్మన్ గాంధీ తెలియచేసారు.

# టీజేఎఫ్ రజతోత్సవ వేడుకలు విజయవంతం చేద్దాం




శేరిలింగంపల్లి ప్రతినిధి, మే 30 (ప్రజాగొంతుక) : నేడు 31శనివారం ఉదయం 10 గంటలకు హైదరాబాద్ నెక్లెస్ రోడ్ లోని జలవిహార్ లో నిర్వహిస్తున్న తెలంగాణ జర్నలిస్టు ఫోరం రజతోత్సవ వేడుకలను శేరిలింగంపల్లి జర్నలిస్టులందరం భారీగా తరలివెళ్లి విజయవంతం చేద్దాం. తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధనలో జర్నలిస్టులు గా మనం ఉద్యమంలో ముందున్నాం. తెలంగాణ జర్నలిస్ట్ ఫోరం టిజెఎఫ్ వేదికగా 'తెలంగాణ కోసమే తెలంగాణ జర్నలిస్ట్ లు' అనే నినాదంతో ప్రత్యేక రాష్ట్ర ఉద్యమంలో కదం తొక్కాము. తెలంగాణ రాష్ట్ర సాధనలో మనం ఉండటం మన తరం జర్నలిస్ట్ ల అదృష్టం. అందుకే టిజెఎఫ్ ను స్థాపించి 25 సంవత్సరాలు పూర్తి చేసుకుంటున్న తరుణంలో రజతోత్సవ సంబురాలు జరుపుకోవాలని మన నాయకత్వం నిర్ణయం తీసుకుంది. శనివారం నగరంలోని నెక్లెస్ రోడ్ జలవిహార్ లో నిర్వహించనున్న టిజెఎఫ్ రజతోత్సవ వేడుకలకు మనమందరం తరలి వెళ్ళి మన ఉద్యమ జ్ఞాపకాలను గుర్తుచేసుకుని సంబరాలు చేసుకుందాం. శేరిలింగంపల్లి జర్నలిస్ట్ లందరం ఈ కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో తరలివెళ్లి విజయవంతం చేద్దాం.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన : ఎమ్మెల్సీ



ప్రజాగొంతుక( పాపన్నపేటమే 30)పాపన్నపేట టౌన్ బిజెపి అధ్యక్షుడు సుంకరి కిష్టయ్య కుమారుడు వివాహానికి గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అంజిరెడ్డి హాజరై వధూవరులను ఆశీర్వదించారు. శుక్రవారం పాపన్నపేటలో మంజీరా గార్డెన్ లో సుంకరి కిష్టయ్య కుమారుడు బీజేవైఎం జిల్లా లీగల్ కో కన్వీనర్ సతీష్,స్వర్ణలత వివాహానికి ఎమ్మెల్సీ అంజిరెడ్డి జిల్లా నాయకులతో కలిసి నూతన వధూవరులను ఆశీర్వదించారు.ఇందులో భాగంగా కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు బైండ్ల సత్యనారాయణ,బిజెపి జిల్లా మాజీ అధ్యక్షుడు గడ్డం శ్రీనివాస్,బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు సతీష్ పటేల్,నాయకులు బి.కొండ రాములు,సంతోష్ చారీ,ప్రసాద్,లక్ష్మణ్,భాగయ్య తో పాటు తపస్ జిల్లా నాయకులు చల్ల లక్ష్మణ్.సుంకరి సాయిలు,మార్గం రాజు తదితరులు ఉన్నారు.

# యువతి అదృశ్యం.




శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, మే 30:మెదక్ జిల్లా.శివంపేట మండలం, దొంతి గ్రామానికి చెందిన పాలాట శైలజ తండ్రి నర్సింలు వయసు 24 సంవత్సరాలు తేదీ 29 -5 -2025 గురువారం మధ్యాహ్నం 3 గంటలకి తన అక్క అయిన శైలజలతో కాలకుత్యాలకు వెళ్లి వస్తానని చెప్పి ఇంట్లో నుంచి వెళ్లి తిరిగి ఇంటికి రాలేదని శైలజ తండ్రి నర్సింలు శివంపేట పీఎస్ కి వచ్చి దరఖాస్తు ఇవ్వగా శివంపేట పోలీస్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తామన్నారు.




# రామచంద్రపురం లో ఉచిత మల్టీ మెగా వైద్య శిబిరం

ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం వాస్విక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శనివారం రోజున రామచంద్రపురం గ్రామంలో మల్లారెడ్డి నారాయణ మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి 10 మంది డాక్టర్ల బృందం చే ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగిందని వాస్విక్ ఫౌండేషన్ చైర్మన్ నిడిగొండ నరేష్, వైస్ చైర్మన్ నూకల భాస్కర్ రెడ్డి తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రామచంద్రపురం గ్రామంలో ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని మండలంలో ఉన్న ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ ఉచిత శిబిరంలో జనరల్ ఫిజీషియన్, జనరల్ సర్జరీ, స్త్రీ సంబంధిత సమస్యలు, ఎముకలు కీళ్లు ,చెవి ముక్కు గొంతు ,చర్మ సంబంధిత వ్యాధులు, ఊపిరితిత్తులకు సంబంధించిన వ్యాధులు, వెన్నుపూస ,కంటి పరీక్షలు, గుండె పరీక్షలు ,చిన్నపిల్లల వైద్యులు, సిటీ స్కాన్ ,ఎంఆర్ఐ స్కాన్, సంబంధించి అన్ని రకాల పరీక్షలకు సంబంధిత డాక్టర్లచే పరీక్షలు చేయించి దానికి సంబంధించిన మందులు, ఆపరేషన్లు ఉచితంగా అందించడం జరుగుతుందని వారు తెలియజేశారు. ఈ సందర్భంగా వాస్విక్ ఫౌండేషన్ సభ్యుడు ఆముదాల భూపాల్ రెడ్డి పాల్గొన్నారు.

# మామిడికాయ ఒరుగుతో వ్యాపారం చేస్తూ లాభాలు పొందుతున్న యువకులు

## కర్ణాటకలోని బెంగళూరు నుంచి కాయల దిగుమతి

## ఒరుగు ఎగుమతులతో లాభార్జన

## పల్లె జనానికి ఉపాధి కల్పిస్తున్న యువకులు

ప్రజాగొంతుక,చౌడాపూర్:సీజనల్ గా ప్రకృతి ఇచ్చే వరాల్లో మామిడి ఒకటి.మామిడికాయలనే ఉపాధిగా మార్చుకున్నారు.మండల పరిధిలోని కన్మాన్ కల్వ గ్రామ యువకులు వేసవికాలంలో దాదాపు రెండు నెలలుగా సాగే మామిడికాయ సీజన్ లో భాగంగా ఒరుగు ఉపాధి అవకాశాన్ని ఎంచుకొని గ్రామీణ ప్రజలకు ప్రధానంగా మహిళలకు ఒరుగు ఉపాధి అవకాశాలు కల్పిస్తూ తక్కువ పెట్టుబడి తో లాభార్జన పొందుతున్నారు.మామిడికాయలను కోసి ముక్కలుగా చేసి జాగ్రత్తగా ఎండబెట్టి ఒరుగు తయారుచేస్తున్నారు.





### యువకుల ఆలోచనతో గ్రామస్తులకు ఉపాధి

గ్రామస్తులకు ఒరుగు ఉపాధి ద్వారా దాదాపు రెండు నెలలు వారి గ్రామంలోనే ఉపాధి అవకాశాలు లభిస్తూ,ఆదాయాన్ని పొందుతున్నారు.ఉపాధి హామీ పనులకు వెళ్లేవారు కూడా ఈ రెండు నెలలు మామిడికాయ ఒరుగు పై ఆసక్తి చూపుతున్నారు.ఈ ఉపాధి కూలీలకు డబ్బులు సకాలంలో అందుతాయి.ఈ ఉపాధి అవకాశం మహిళలకు ఎంతో ఉపయోగపడుతుంది.సీజన్ ముగిసే వరకు ఒక వ్యక్తి 30 నుంచి 50 వేల వరకు సంపాదించుకుంటారు.



### రూ.40 వేల నుంచి 60 వేల వరకు ఆదాయం

ఒరుగు తయారికి అవసరమైన మామిడికాయలను కర్ణాటకలోని బెంగళూరు తదితర ప్రాంతాల నుంచి దిగుమతి చేసుకుంటున్నారు.మామిడికాయ నుంచి ముక్కలుగా కట్ చేసి ఆరబెట్టి,బాగా ఎండిన తర్వాత జాగ్రత్తగా వర్షం పడకుండా కాపాడుకొని ఎగుమతి చేస్తున్నారు.స్థానికంగా మార్కెట్ సదుపాయం లేకపోవడంతో ఒరుగు ను నిజమాబాద్ తీసుకెళ్లి విక్రయిస్తున్నారు.కొన్నిసార్లు హైదరాబాద్ మార్కెట్లో కూడా విక్రయిస్తుంటారు.

### స్వయం ఉపాధి పై దృష్టి

స్వయం ఉపాధిగా ప్రతి ఒక్కరూ ఆలోచన చేయాలి.ఈ సీజన్ మామిడి ఒరుగు తో గ్రామంలోని ప్రతి ఒక్కరికి పని దొరుకుతుంది.సకాలంలో వచ్చే డబ్బులతో కుటుంబ అవసరాలు తీర్చుకోడానికి ఎంతో దోహదపడుతున్నాయి.ఈ ఉపాధి మహిళలకు ఎంతో ఉపయోగపడుతుంది.

శ్రీనివాసులు,కన్మాన్ కల్వ

ఈ రెండు నెలలు సాగే మామిడికాయ ఒరుగు వల్ల ఉపాధి అవకాశాలు ఉన్నచోటే పని దొరుకుతుంది.ఈ ఒరుగు తయారీ వలన ప్రతి ఒక్కరికి పని అవకాశాలు లభిస్తుంది.సకాలంలో అందే డబ్బులతో కుటుంబ అవసరాలను తీర్చుకోడానికి ఎంతో ఉపయోగపడుతున్నాయి.

గ్రామస్థులు,కన్మాన్ కల్వ